తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
18 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 44
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# రైతు రుణ మాఫీపై 20 ఏళ్లు చెప్పుకోవాలి

రైతుల ఆత్మహత్య నివారణకే హామీల అమలు

- రాహుల్ హామీ ఇస్తే..అమలు అవుతుందన్నదే లక్ష్యం
- మోడీ లాగా హామీలను విస్మరించే ప్రసక్తి లేదు
- దేశమంతా చర్చించుకునేలా రుణమాఫీపై సంబరాలు
- వీడియో కాన్ఫరున్స్ ద్వారా పాల్గొంటానన్న సిఎం రేవంత్
- ప్రజాభవన్ సమావేశంలో సిఎం రేవంత్ ఉద్ఘాటన

**తరంగాలు-హైదరాబాద్,**

రైతు రుణమాఫీ అమలుకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు కీలక సూచన చేశారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్ల గురించి ఇప్పటికీ చెప్పుకుంటూ ఉన్నామని గుర్తుచేశారు. రేపు రైతు రుణమాఫీ గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని చేప్పడానికే రూ. 2 లక్షల రుణ మాఫీని అమలు చేస్తున్నామని వివరించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు తాను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

-మిగతా 2 లో



## మూసీని ప్రక్షాళన చేయాల్సిందే

20న చర్చా గోష్టిని పెట్టిన సిపిఎం

భువనగిరి

మూసీని ప్రక్షాళన చేసి ప్రత్యామ్నాయంగా కృష్ణా, గోదావరి జలాలను అందించాలని సిపిఎం డిమాండ్ చేసింది. జిల్లా వ్యాప్తంగా భువనగిరి, పోచంపల్లి, బీబీనగర్, వలిగొండ, రామన్నపేట, మోత్కూరు, ఆత్మకూరు, అడ్డగూడూరు మండలాల రైతాంగానికి

-మిగతా 2 లో

## పార్టీ మారిన వారిని మాజీలు చేసే వరకు నిద్రపోము



- అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళ్లి కొట్లాడుతాం
- రాజశేఖర్ రెడ్డి కూడా టీఆర్ఎస్ ఖాళీ అన్నాడు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**తరంగాలు-సంగారెడ్డి,**

పార్టీ మారిన ఎమ్మెల్యేలను మాజీలు చేసే వరకు నిద్రపోమని బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టుకు వెళతామన్నారు . వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా మా ఎమ్మెల్యేలను గుంజుకున్నడు.. పార్టీ పని అయిపోయింది అన్నరు..అన్నవాళ్లే కాలగర్భంలో కలిసిపోయారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బీఆర్ ఎస్ పార్టీలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఏం తక్కువ చేసినం.. ఎందుకు కాంగ్రెస్ లోకి పోయిండు అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉంటే కష్టాలు వస్తాయని.. భయపడి పార్టీ మారాడు అని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గానికి ఏది అడిగితే అది మంజూరు

-మిగతా 2 లో



## నగరంలో వీధి కుక్కల స్వైరవిహారం

- జవహర్ నగర్‌లో కుక్కల దాడిలో బాలుడు మృతి
- ఘటనపై తీవ్రంగా స్పందించిన సిఎం రేవంత్
- తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

**తరంగాలు-హైదరాబాద్,**

హైదరాబాద్‌లో కుక్కల దాడులు నిత్యకృత్యమైపోయాయి. రోజూ ఏదో ప్రాంతంలో కుక్కల దాడులు చూస్తూనే ఉన్నాం. తాజాగా మరో చిన్నారి ప్రాణం తీశాయి కుక్కలు. పాలకులు మారినా, కొత్త అధికారులు పగ్గాలు చెపడుతున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండటం లేదు. జిహెచ్ఎంసీ పరిధిలో వీధి కుక్కల దాడిలో మరో బాలుడు బలియ్యాడు. మంగళవారం సాయంత్రం రెండేళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి చేసి పీక్కుతిన్నాయి. ఈ దారుణ సంఘటన మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ లో చోటుచేసుకుంది. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వికలాంగుల

-మిగతా 2 లో

## రేషన్ కార్డులు లేని ఆరు లక్షల కుటుంబాలకూ మాఫీ




- ఆగస్టు దాటకుండానే రెండు లక్షల రుణమాఫీ పూర్తి
- ఇచ్చిన హామీ మేరకు ఆగస్ట్ 15 లోగా రుణమాఫీ ప్రక్రియ పూర్తి
- రూపాయి..రూపాయి పోగుచేసి రుణమాఫీ అమలు చేస్తున్నాం
- 7లక్షల కోట్ల అప్పునెత్తిన పెట్టినా...హామీల అమలుకు కృషి
- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణలో రైతు రుణ మాఫీపై హాట్ హాట్ గా చర్చ జరుగుతున్న వేళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. రేషన్ కార్డులు లేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ అందిస్తామని ప్రకటించారు. ఆగస్టు దాటకుండానే రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని చెప్పారు. రుణమాఫీ కార్యక్రమం అమలు చేసేందుకు నిద్రలేని రాత్రులు గడిపామని గుర్తుచేశారు. రూపాయి రూపాయి పోగుచేసి ఈ కార్యక్రమం చేపట్టామని, అన్ని కుటుంబాలకు రుణమాఫీ చేస్తామని భట్టి స్పష్టం చేశారు. ఎవరిని వదలం అని రైతులకు డిప్యూటీ సీఎం భట్టి భరోసా కల్పించారు. ప్రజాభవన్ లో కాంగ్రెస్ కీలక నాయకులు సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్

-మిగతా 2 లో



## ఐదు రోజుల పాటు అతి భారీ వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటన

హైదరాబాద్,

రాష్ట్రంలో ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతాయని తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ,

-మిగతా 2 లో



## కేదార్‌నాథ్ ఆలయాన్ని పోలిన ఆలయం

- ఎల్లంపేటలో భూమిపూజ చేసిన ఈటెల

**తరంగాలు-హైదరాబాద్,**

ఉత్తరాదిన ఎంతో విశిష్టత కలిగిన దేవాలయాన్ని తెలంగాణలో అందులోనూ హైదరాబాద్ లో నిర్మించబోతున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కేదార్ నాథ్ ఆలయాన్ని పోలి ఉండేలా ఒక ఆలయాన్ని నిర్మిస్తున్నారు. మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో బుధవారం ఆలయ నిర్మాణ పనులకు భూమి

-మిగతా 2 లో

# రైతురుణమాఫీపై 20 ఏళ్లు చెప్పుకోవాలి

(మొదటి తరువాయి)

రైతు వేదికలకు కనెక్ట్ అవుతానని చెప్పారు. రైతు వేదికలో రైతులంతా సమావేశం కావాలని, ఇది రాహుల్ గాంధీ చెప్పారని చెప్పండని కాంగ్రెస్ కేడర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని చెప్పారు. తన జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని అన్నారు. గురువారం సాయంత్రం 4గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. రూ.7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్తాయని అన్నారు. నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తామని వివరించారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని తెలిపారు. టీపీసీసీ కార్యవర్గ సమావేశం బుధవారం ప్రజా భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, సీతక్క తదితరులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, రాం చంద్రు నాయక్ పాల్గొన్నారు. ప్రభుత్వం రేపు(గురువారం) రుణమాఫీ చేయనున్న నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. పీసీసీ చీఫ్ రేవంత్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాకి పలు కీలక విషయాలు వెల్లడించారు.ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని చెప్పామని చెప్పిన దాని కంటే ముందే రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారని గుర్తుచేశారు. రుణమాఫీ చేస్తామని చెబితే ఇది అసాధ్యమని చాలామంది అన్నారని చెప్పారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని సాధ్యమని నిరూపించామని అన్నారు. నేటి సాయంత్రం రైతుల ఖాతాలో డబ్బులు పడతాయని తెలిపారు. 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షను ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పితే చట్టమేనని ఉద్ఘాటించారు. సోనియా గాంధీ కుటుంబం గౌరవం కాపాడాలని అన్నారు. దేశానికి ఆదర్శ పాలన మనం ఎందుకు చేయకూడదని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ లోపల మరో లక్ష వేస్తామని ప్రకటించారు. వ్యవసాయం దండగ కాదు పండుగ అని వివరించారు. రైతులకు రుణమాఫీ చేయడం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పాస్ పుస్తకం ఉన్న అందరికీ రైతు రుణ మాఫీ అవుతుందని స్పష్టం చేశారు. మాల్యా, నీరవ్ మోదీ లాంటి వారు వేల కోట్ల అప్పుల ఉన్న ఏం చేయలేరని రైతులను మాత్రమే ఇబ్బందులు పెడతారని అన్నారు. రుణమాఫీపై గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రచారం చేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ఓట్లు అడగడానికి గ్రామాలకు వెళ్లామని. ఇప్పుడు రుణ మాఫీ చేశామని గ్రామాల్లో చెప్పాలని అన్నారు. రుణమాఫీపై జాతీయ స్థాయిలో ప్రచారం చేయాలని అన్నారు. పార్లమెంటు సభ్యులు రుణమాఫీపై నేషనల్ మీడియాలో చెప్పాలన్నారు. భారత దేశంలో ఇంతవరకూ ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని పని తెలంగాణ ప్రభుత్వం చేసిందని ఉద్ఘటించారు. రుణమాఫీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ కాదని, ఇది రాహుల్ గాంధీ హామీ అని వివరించారు. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి ఉచిత కరెంట్, ఆరోగ్యం శ్రీ ఇందిరమ్మ ఇళ్ల గురించి ఇప్పటికే చెప్పుకుంటున్నామని తెలిపారు. రేపు రైతు బంధు గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పార్టీ మారిన వారిని మాజీలు చేసే వరకు నిద్రపోము

(మొదటి తరువాయి)

చేశామన్నారు. నిధుల వరద పారించామన్నారు. మహిపాల్ రెడ్డి పార్టీ మారినా బీఆర్ ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. నియోజకవర్గానికి నేను అండగా ఉంటానన్నారు హరీష్ రావు. ఎమ్మెల్యే పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి అన్నారు... ఇప్పుడు మాతర్ం ఆయనే ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యేలకు కండువాలు కప్పుతున్నారని విమర్శించారు. రుణమాఫీ పై జీవోను వెంటనే మార్చాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మాటల్లోనే పాస్ బుక్ ప్రకారం అని అంటున్నారు. కానీ జీవోల్లో మాత్రం తెల్ల రేషన్ కార్డు నిబంధన అంటున్నారు. రుణమాఫీలో పీఎం కిసాన్, రేషన్ కార్డు నిబంధనతో ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ అందరికి రుణమాఫీ చేశారని .. ఇప్పుడు కూడా మునపటి పద్ధతిలోనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల్లో ఒక్కటి అమలు చేయలేదని హరీష్ రావు ఆరోపించారు. ఏడు నెలలుగా కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత బస్సు తప్పా అన్ని తుస్సే అని అన్నారు. హామీలపై త్వరలోనే ప్రజలు ప్రభుత్వంపై తిరగబడతారని అన్నారు. ప్రభుత్వం తప్పులపై పోరాటం చేస్తామన్నారు..

# నగరంలో వీధి కుక్కల స్వైరవిహారం

(మొదటి తరువాయి)

కాలనీలో రెండేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. దీంతో కుటుంబంతోపాటు కాలనీలో విషాదం నెలకొంది. .జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత కొద్ది నెలలుగా వీధి కుక్కలు సైర విహారం చేస్తున్నాయని?అయినప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే వీధికుక్కలు రెచ్చిపోతున్నాయని మండిపడుతున్నారు.హైదరాబాద్‌లోని జవహర్‌నగర్‌లో ఇంటిబయట ఆడుకుంటున్న బాలుడిపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేశాయి. మంగళవారం రాత్రి విహాన్ అనే బాలుడు ఇంటి బయట ఆడుకున్న టైంలో కుక్కలు దాడి చేశాయి. విచక్షణరహితంగా పట్టి పీకేశాయి. స్థానికులు స్పందించి కుక్కలను తరిమేశారు. ఆ బాలుడిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విహాన్ పరిస్థితి విషమించింది. వైద్యులు ఎంతగా ప్రయత్నించినా పిల్లాడిని బతికించలేకపోయారు. ఈ ఉదయాన్ని ఆ బాలుడు చికిత్స తీసుకుంటూ కన్నుమూశాడు. ఎంతో ప్రేమగా పెంచుకున్న విహాన్ మృతితో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో కూరుకుపోయింది. విహాన్ లేడన్న తెలుసుకున్న ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. వారిని ఆపడం ఎవరి వల్లా కావడం లేదు. ఆ సీన్ చూసిన వారందరూ కంటతడి పెట్టుకున్నారు. వీది కుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. విహాన్ మృతి తనను ఎంతో కలచి వేసిందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇదే కాదు ఈ మధ్య కాలంలో ఇలాంటివి తరచూ జరుగుతున్నాయని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పారు. వీధి కుక్కలు గురించి సమాచారం ఇచ్చేందుకు కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వీటితోపాటు దాడులు జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై బ్లూక్రాస్ వంటి సంస్థలు, పశు వైద్య నిపుణులోత మాట్లాడాలని సూచించారు. ఇలాంటి ఘటనల్లో ఇతర రాష్ట్రాల్లో ఎలాంటిజాగ్రత్తలు తీసుకుంటాన్నాయి అక్కడ ఎలాంటి విధానాలు అవలంబిస్తున్నారో కూడా తెలుసుకొని వాటిలో మంచి విధానాలు అవలంబించాలన్నారు. కుక్క కాటుకు గురై ఆసుపత్రికి వచ్చే వాళ్లు నిరాశతో వెళ్లే పరిస్థితి ఉండకూడదని సిఎం తేల్చి చెప్పారు.

# రేషన్ కార్డులు లేని ఆరు లక్షల కుటుంబాలకూ మాఫీ

(మొదటి తరువాయి)

నాయకులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రతి పోలింగ్ బూత్, ప్రతి ఓటర్ దగ్గరకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తల ఎత్తుకొని ఎక్కడ తగ్గకుండా ప్రచారం చేయాలని సూచించారు. మిగులు బడ్జెట్‌తో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని 25,000 చొప్పున నాలుగు దఫాలుగా పూర్తి చేసిందని గుర్తుచేశారు. ఏడు లక్షల కోట్ల అప్పులతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ రెండు లక్షల రుణమాఫీనీ నెలల వ్యవధిలోనే అమలు చేస్తుందని భట్టి చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. అధికారం లోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఐదు హామీలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. అయితే అనుకున్నంతగా ఈ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రచారం జరగడం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టులోపు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటిస్తే అంతా ఆశ్చర్యపోయారని, సీఎం సవాల్ ఓట్ల కోసమే.. ఎన్నికల సవాల్ అనుకున్నారని చెప్పారు. కానీ.. అందరి అంచనాలు తలకిందులు చేస్తూ రూపాయి రూపాయి పోగుచేసి రుణమాఫీని అమలు చేయబోతున్నామని తెలిపారు. కాంగ్రెస్ నేతలందరికీ పెద్ద ఎత్తున ఉపయోగపడే కార్యక్రమం రుణమాఫీ అని, చెప్పిన మాట ప్రకారం చేస్తున్నామని ప్రతి గ్రామానికి కాంగ్రెస్ నాయకులు వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని వివరించి రైతులు ప్రజల హృదయాలు గెలవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు, నేతలకు భట్టి సూచించారు. ఆగస్టు నెల దాటకుండానే రూ.2లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ హామీ అమలు కోసం నిద్రలేని రాత్రులు గడిపామని, రూపాయి.. రూపాయి పోగుచేసి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు లేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు కూడా రుణమాఫీ అందిస్తామని

# మూసీని ప్రక్షాళన చేయాల్సిందే

(మొదటి తరువాయి)

సాగునీరు అందిస్తున్న మూసీని ప్రక్షాళన చేయాలన్నారు. ప్రత్యామ్నాయంగా కృష్ణా, గోదావరి జలాలను అందించాలని ఈనెల 20వ తేదీన సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే చర్చా గోష్టిని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ కోరారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కిసాన్ సంఘం జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి హాజరవుతారని తెలిపారు. మూసీ పరీవాహక ప్రాంత రైతాంగం, మేధావులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఆయనతోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటి సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, నాయకులు ముత్యాలు, లావుడ్య రాజు, రాంబాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజుల పాటు అతి భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

సూర్యాపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ గంటలకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. నిన్న దక్షిణ ఛత్తీస్‌గఢ్ పరిసర విదర్భ ప్రాంతంలో కేంద్రీకృతమైన అల్పపీడన ప్రాంతం ఈ రోజు బలహీనపడినట్లు తెలిపింది. రుతుపవన ద్రోణి ఈరోజు జైసాల్మయిర్, కోట, గుణ, కళింగపట్నం తూర్పు ప్రాంతం గుండా మధ్య బంగాళాఖాతం వరకు పయనిస్తూ సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో కొనసాగుతున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. మరో అల్పపీడనం ఈ నెల 19న పశ్చిమ మధ్య దాని పరిసర వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది.

# కేదార్‌నాథ్ ఆలయాన్ని పోలిన ఆలయం

(మొదటి తరువాయి)

పూజ కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య, కమల్ నారాయణదాసు మహారాజ్ లు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్ ఏసీబీ బి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర భారత దేశంలో ఎంతో ప్రఖ్యాతిగాంచిన కేదార్ నాథ్ ఆలయాన్ని ఇక్కడ నిర్మించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. చార్ థామ్ యాత్రకు వెళ్లేందుకు వీలుకాని వారెవరైనా ఇక్కడ నిర్మించబోతున్న కేదార్నాథ్ ఆలయాన్ని దర్శించుకోవచ్చని అన్నారు.

# తెలుగులో రుణమాఫీ మార్గదర్శకాలు

## –అభినందించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య



**తరంగాలు–హైదరాబాద్,**

రుణమాఫీ మార్గదర్శకాలకు సంబంధించిన జీవోను తెలంగాణ ప్రభుత్వం తెలుగులో ఇవ్వడం అభినందనీయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు తొలిసారి తెలుగులో జారీ చేయడం చాలా సంతోషకరం. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉత్తర్వులు సహా పరిపాలనకు సంబంధించిన అంశాలు తెలుగులో జారీ చేయాలని నేను ఎప్పటినుంచో సూచిస్తున్నా. ప్రజల కోసమే పరిపాలన అయినప్పుడు వారికి సులువుగా అర్థమయ్యే భాషలోనే ప్రభుత్వ ఉత్తర్వులు, పరిపాలనకు సంబంధించిన ఇతర సమాచారం ఉండాలి. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇకనుంచి అన్ని ఉత్తర్వులను, సమాచారాన్ని పూర్తిగా తెలుగులోనే అందించాలని ఆకాంక్షిస్తున్నా' అని వెంకయ్య నాయుడు పోస్ట్?చేశారు. తొలిసారి తెలుగులో జీవో ఇవ్వడం తెలుగువాళ్లందరికీ ఆనందకరమని ప్రముఖ కవి -ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. 'తెలుగు కవులు, రచయితలు, భాషాభిమానులు ఎప్పటి నుంచో కోరుకుంటున్న 'తెలుగు జీవో' ఇప్పుడు వచ్చింది ఇప్పటికి ఇది ఒక చరిత్ర. తెలంగాణ ప్రభుత్వ భాషాభిమనం లోకానికి ప్రకటితమైందని అన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# ఏక కాలంలో పంట రుణ మాఫీకి కృషి చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**-కాంగ్రెసు ఓబీసీ మండల అధ్యక్షులు బత్తినీ ఉప్పలయ్య గౌడ్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అన్నదాతలకు ఇచ్చిన ఏక కాలంలో 2లక్షల పంట రుణ మాఫీనీ అమలు చేసేందుకు సర్వం సిద్ధం చేసిన ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డికి , జిల్లా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి నియోజక వర్గ ప్రజల గొంతుక అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్యకి మరియు క్యాబినెట్ మంత్రులకు , శాసన సభ్యులకు కృతజ్ఞతలు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు పదేళ్లు పూర్తి చేయకపోయినా అధికారంలోకి వచ్చి రాగానే తన క్యాబినెట్ మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో కలిసి ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలు 6 గ్యారంటీలు, ఏక కాలంలో 2 లక్షల పంట రుణ మాఫీ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, నూతన ఆర్టీసీ బస్సుల కొనుగోలు , గ్రామ పంచాయతీ మల్టి పర్పస్ కార్మికుల పెండింగ్ వేతనాలు, ఉద్యోగుల పదవీ విరమణలు, అంగన్వాడీ టీచర్లకు 2 లక్షల రూపాయలు, ఆయాలకు ఒక లక్ష రూపాయలు ఇచ్చి పదవీ విరమణ ఇవ్వడం, నిరుద్యోగులు ఎదురుచూస్తున్న ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల (జాబ్ క్యాలండర్)కు రేయింబవళ్ళు శక్తి వంచన లేకుండా ప్రజా పాలన చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి ,జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్యకి హృదయపూర్వక కృతజ్ఞతలు అంటూ తెల్పిన యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల ఓబీసీ అధ్యక్షులు బత్తినీ ఉప్పలయ్య గౌడ్ మరియు మండల కాంగ్రెసు పార్టీ.

## ఉమ్లానాయక్ పార్థివాదేహానికీ నివాళులు

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల మాజీ ఎంపీటీసీ ఉమ్లా నాయక్ మంగళవారం రోజున హార్ట్ అటాక్ తో మరణించిన సందర్భంగా బుధవారం రోజు మృతుని పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి,మండల బిఆర్ఎస్ నాయకులు.

## మృతులు కిష్టయ్య, మల్లయ్య కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం






**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)బడుగు బలహీన వర్గాలకు చెందిన పైల్ల కిష్టయ్య హార్ట్ ఎటాక్ తో మృతి చెందారు. అదేవిధంగా చిన్నం మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు.ఇరువురు మృతుల యొక్క కుటుంబ సభ్యులకు తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం లతో కలిసి మృతుల పార్ధీవ దేహాలకు పూల మాల వేసి నివాళులు అర్పించి బాధిత ఇరు కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఆదేశానుసారం ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున రెండు కుటుంబాలకు మొత్తం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళీకృష్ణ, కురుమ సంఘం అధ్యక్షులు మజ్జిగ రాంబాబు, నాయకులు కట్టెకోల హన్మంతు గౌడ్, పైల్ల దామోదర్ రెడ్డి, ఎలగందుల సైదులు, దొంతరబోయిన భాస్కర్, నోముల యాదగిరి,నాగం మధుసూదన్ రెడ్డి, ఉగ్గే నరేష్, పైల్ల బుచ్చి రెడ్డి, ఎడ్ల మోహన్ రెడ్డి,రంగ శేఖర్, బండ చంద్రయ్య, కోరే కనకయ్య, ఎలగందుల మల్లయ్య, ఎలగందుల శ్రీను, దబ్బేటి లక్ష్మణ్, వెల్మేకన్నే స్వామి, సత్యనారాయణ, బాసానీ శంకర్,గవ్వల బాలరాజు,మజ్జిగ మల్లయ్య,కొమురయ్య, శ్రీశైలం, వీరసరుపు నరహరి,యాస సుభాష్ రెడ్డి, దిగోజు భరత్, గట్టు శ్రీరాములు, జ్ఞానేశ్వర్, విద్యాసాగర్, రాజు,బండ సురేష్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## కుల,మతాలకు అతీతంగా పీర్ల పండుగ

**-భక్తి శ్రద్ధలతో మొహర్రం పీర్ల పండుగ**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మరియు మోటాకొండూర్ మండల కేంద్రాలలో బుధవారం అమరుల త్యాగల ఫలితంగా మొహరం పండుగను ముస్లిం సోదరులు, కులామతాలకు అతీతంగా పెద్ద ఎత్తున జరుపు కున్నారు.ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ పీర్ల పండుగను ఈ సారి కూడా ఘనంగా కున్నారు.మండల కేంద్రంతో పాటు ఆయాగ్రామాలలో గ్రామ వీదుల గుండా పీర్ల శోభాయాత్ర డప్పు వాయిద్యాలతో ఆట పాటలతో ఘనంగా పీర్ల పండుగను జరుపు కున్నారు. ఈ పీర్ల ను చూసేందుకు ప్రజలు వచ్చారు. పీర్లకోట్టంలలో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు ఆయా గ్రామాల్లో భక్తులు పూలు, దట్టీలు సమర్పించారు. పలు గ్రామాల్లో హిందువులు, ముస్లీంలు కలిసికట్టుగా పీర్ల ఎదుట డప్పుల చప్పుడులతో ఆడిపాడి ఆసేయ్ దులా హారతి కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. తెల్లవారుజామున మొహర్రం పండుగలో భాగంగా పీర్ల సవారీతో గ్రామ వీధుల్లోకి రాగా భక్తులు దారిపోడవునా నీరుపోసి మొక్కులు తీర్చుకున్నారు.ఈ పీర్ల పండుగలో ఆయాగ్రామాలలో ఆయాపార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం





**-ఆర్.ఎం.పి పిఎంపిల ఆధ్వర్యంలో నిర్వహణ**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**
మిర్యాలగూడ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఎంపి,పి.ఎం.పి లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇస్తామని ప్రకటించడంతో మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో మిర్యాలగూడ నియోజకవర్గ ఆర్.ఎం.పి, పి.ఎం.పి ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఆర్.ఎం.పి మరియు పి ఎం పి ల సమస్యలపై ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే- బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆర్.ఎం.పి మరియు పి ఎం పి ల సేవలను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది. అలాగే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే వైద్యులకు ప్రత్యేక పారితోషికం ఇవ్వాలని... అలాగే ఆర్.ఎం.పి, పి ఎం పి ల సమస్యలు ఏమి ఉన్నా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సుశృత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు ఆర్.ఎం.పి లు, పి.ఎం.పి లు పాల్గొన్నారు.

## జమాల్ షరీఫ్ని కలిసిన టీజేయూ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
జనగామ జిల్లా సీనియర్ పాత్రికేయులు , ప్రముఖ న్యాయవాది మొహమ్మద్ జమాల్ షరీఫ్ని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్(టీజేయూ)జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మర్యాద పూర్వకంగా కలిసి మోహర్రం శుభాకాంక్షలు తెలిపారు .

## పల్లెర్ల లో ఘనంగా మొహర్రం పీర్ల పండగ






**తరంగాలు ,ఆలేరు ఆర్సీ**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో బుధవారం రోజున ఘనంగా మొహరం పండగను ముస్లిం హిందూ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి అస్సయ్ దులో అంటూ అందరితో కలసి ఆడారు. మొహర్రం పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నాం

## బీసీ కుల గణన ప్రక్రియను కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**-బంటు వెంకటేశ్వర్లు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా బీసీలకు హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని దానికి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోని బీసీల కులగణన ప్రారంభిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న దానికి సంబంధించినటువంటి విధివిధానాల అమలు చేయకుండా తాత్సారం చేస్తూ బీసీలను మోసం చేసే పని చేస్తుందని అన్నారు వెంటనే కులగణనకి సంబంధించిన కమిటీ వేసి దాని విధివిధానాల రూపొందించాలని బంటు డిమాండ్ చేశారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో డాక్టరేట్ పొందిన శ్రీనివాస్ కు ఘన సన్మానం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామ వాసి బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ కి డాక్టరెట్ పొందిన సందర్భంగా తాజ్పూర్ గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పండుగ కిరణ్ ఉడుత రాజు పండుగ సందీప్ పండుగ శంకరయ్య గుండెగాళ్ల మహేష్ పండగ నవీన్ గుండగల్లా రాజు గుండెగాళ్ల ఐలయ్య పండుగ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటానికి పాలాభిషేకం

**-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క చిత్రపటానికి బుధవారం రోజు ప్రజాభవన్ లో పాలాభిషేకం చేశారు. రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో తెలిపినట్లుగానే తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క సమక్షంలో నిర్వహించిన ముఖ్య నేతల సమావేశం అనంతరం రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా రైతుల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కొలనుపాక రైతువేదికలో రుణమాఫీ కార్యక్రమం

**-ఆలేరు మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు కొండ్రోజు వెంకటేశ్వర రాజు**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని రైతువేదిక లో విసీ (విడియో కాన్ఫరెన్స్) ద్వారా 3:30 గంటలకు ముఖ్య మంత్రి చేతుల మీదుగా రుణ మాఫీ కార్యక్రమం ప్రారంభోత్సవం జరుగనుంది . ఆలేరు మండలం రైతులందరూ కొలనుపాక రైతు వేదికకు రాగలరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రావడం జరుగుతుంది. కావున రాష్ట్ర జిల్లా నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపీపీలు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ఉప సర్పంచులు కౌన్సిలర్లు మండలం గ్రామ శాఖ అధ్యక్షులు రైతు సంఘం నాయకులు మహిళా శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాలు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్యూఐ నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలేరు మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు కొండ్రోజు వెంకటేశ్వర రాజు కోరారు.

## యువత వ్యాపార రంగాల్లో రాణించాలి

**-శ్రీ లక్ష్మీనరసింహ కిరాణం షాపు ప్రారంభం**

**-మాజీ సర్పంచ్ కలసాని దామోదర్ రెడ్డి**



**తరంగాలు న్యూస్ /నర్సింహులపేట** యువత వ్యాపార రంగాలను ఎంచుకుని ఆర్థికంగా ముందుకు సాగాలని మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కలసాని దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో "శ్రీ లక్ష్మీనరసింహ కిరాణం షాపు" ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.....నిరుద్యోగ యువత, ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా, వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. శ్రీ లక్ష్మీనరసింహ కిరాణం షాపు నిర్వాహకులు దూరు ఉపేందర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న, జగదీశ్వర్, రమేష్, గుండాల బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-టీజేయు జిల్లా అధ్యక్షులు ఎండీ షానూర్ బాబా**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల కోసం 'తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో డాక్టర్ సుమంత్ కంటి హాస్పిటల్ సహకారంతో జూలై 21న ఆదివారం రోజున నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షానూర్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఏదైనా కంటి సమస్యలు ఉన్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేయించుకోవాలని కోరారు. నిర్వహించిన అనంతరం డాక్టర్ సూచన మేరకు కంటి అద్దాలు, మందులు ఉచితంగా ఇవ్వబడునని, సమయం ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం1-00 గంటల వరకు, విజయ్ భార్గవ్ హాస్పటల్ పక్కన, మీనా నగర్, భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు . ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ రెహమాన్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 30 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

**-నలుగురిపై కేసు నమోదు**
**-అక్రమ రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు**
**-రూరల్ ఎస్సై నరేష్ కుమార్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:** అక్రమంగా తరలిస్తున్న 30క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.బుధవారం తెల్లవారుజామున ఉదయం 5 గంటల సమయంలో కొత్తగూడెం గ్రామం వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మిర్యాలగూడెం వైపు నుండి ఆంధ్ర వైపుకు వెళుతున్న ఒక అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనం నెం టీఎస్08 డిపి టి ఆర్ 5888 దాని నిండా తెల్ల బస్తాలు కలిగి ఉండి దానిపైన టార్పాలిన్ కప్పబడి ఉన్నందున అనుమానంతో అట్టి వాహనాన్ని ఆపుటకు ప్రయత్నించగా మమ్మల్ని చూసి ఆపకుండా పారిపోతుండగా వెంబడించి కొద్ది దూరంలో పట్టుకొని చూడగా అందులో 60 తెల్ల బస్తాలలో సుమారు 30 క్వింటాల వరకు పిడిఎస్ బియ్యాన్ని గుర్తించినట్లు తెలిపారు.వాహనం డ్రైవర్ను అందులో గల మరో వ్యక్తిని విచారించగా పెన్పహాడ్ మండలం నాగులపాటి అన్నారంకు చెందిన పిండిపూలు పర్వతాలు అను యజమాని పిడిఎస్ బియ్యం లోడ్ చేసి పంపిస్తూ ఆంధ్రాలో నరసింహారావు అను వ్యాపారి వద్ద అన్లోడ్ చేయుటకు పంపిస్తే వెళుతున్నామని తెలిపారని, ఇట్టి అక్రమ పిడిఎస్ బియ్యం లోడును వాహన డ్రైవర్ కార్తీక్, వాహనంలో ఉన్న మరో వ్యక్తి గోపి, వాహన యజమాని పర్వతాలు, బియ్యం కొనుగోలు చేసే నరసింహారావు అను నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎవరైనా గాని ప్రభుత్వం రేషన్ షాపులకు సరఫరా చేసే పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కలిగి ఉన్న, వ్యాపారం చేసిన అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.గత మూడు నెలల కాలంలో 11 కేసులు నమోదు చేసి 330 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుకున్నట్లు రూరల్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## కేతావత్ వీర్యా -హాషా నాయక్ దంపతుల విగ్రహాలకు బిఎల్ఆర్ నివాళి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ తల్లి తండ్రులు కేతావత్ వీర్యా- హాషా నాయక్ దంపతుల రెండవ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహాలకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలి



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** జూలై 24 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలని సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు సంగిశెట్టి క్రిస్టఫర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే 24 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేసి మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు, గుర్తింపు ప్రక్రియ ఇప్పటికే ఆలస్యమైందని వెంటనే గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేసి తెలంగాణ సాధకులుగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని ఆయన అన్నారు.మంత్రులు ప్రకటిస్తున్నట్లుగా అమరుల కుటుంబాలతో ఉద్యమ సాధకులకు కూడా 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతాళ్లగూడెం గ్రామంలో కొద్దిరోజుల కిందట ఉద్దగిరి ఎల్లయ్య మరణించడం జరిగింది,వారి కుటుంబానికి భరోసాగా నిలవడానికి నిమ్మల ఎల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు నిమ్మల శోభన్ గౌడ్ 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్ నిమ్మల నరేష్ గౌడ్,మస్కు పెద్ద నరసింహ,మస్కు బుచ్చయ్య,మస్కు ముత్యాలు,బాలకృష్ణ గౌడ్,కొరబోయిన రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నా నియోజకవర్గ ప్రజలందరికీ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్సై ఆత్మహత్యకు కారణమైన పోలీస్ సిబ్బందిని అటాచ్మెంట్ కాదు జైలుకు పంపించాలి

-ఆత్మహత్య ఘటనపై రిటైర్డ్ హైకోర్టు సింగిల్ జడ్జ్ తో విచారణ చేయించాలిలి
-ప్రొఫెసర్ ఇనుకొండ తిరుమలి, డాక్టర్ .కెవి. కృష్ణారావు.



తరంగాలు /ఖమ్మం ప్రతినిధి

ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య సంఘటన విచారకరమని , ఆత్మహత్య చేసుకున్న ఎస్ఐ విషయంలో నిష్పక్షపాత విచారణకు రిటైర్డ్ హైకోర్టు సింగిల్ జడ్జి కు బాధ్యతలు అప్పగించాలని , నిందితులపై సెక్షన్ 306 కింద కేసు నమోదు చేయాలని , అదేవిధంగా నిందితులైన పోలీస్ అధికారులను అటాచ్మెంట్ చేయడం కాదు వారందరిని జైలుకు తరలించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ , ప్రొఫెసర్ ఇను కొండ తిరుమలి డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ తోటి పోలీసు అధికారి పై సిఐ జితేందర్ రెడ్డి, నలుగురు కానిస్టేబుళ్లు కులం పేరుతో దూషించడమే కాకుండా అనేక రకాలుగా వేధించి , ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన వీరిని అటాచ్మెంట్ చేయడం కాదు జైలుకు తరలించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని , మరోసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అటాచ్మెంట్ పేరుతో చేతులు దులుపుకునే చర్యలు మంచివి కావని హితవు పలికారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యాలయానికి విచ్చేసిన ప్రొఫెసర్ ఇనుకొండ తిరుమలి కి ఈ సందర్భంగా సంఘం నాయకులు శాలువా కప్పి , ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణారావు , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , నాయకులు దేవల్ల నాగేశ్వరరావు , పగిడిపల్లి నాగేశ్వరరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన గ్రామీణ వైద్యులు

-ఆర్ఎంపీ పిఎంపిలకు శిక్షణ ఇచ్చి గుర్తింపు ఇస్తామన్న సీఎం



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు , ఆర్ ఎం పి , పి ఎం పి లకు శిక్షణ ఇచ్చి వారికి గుర్తింపు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు . అప్పట్లో మాకు శిక్షణ ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తింపు పత్రాలు ఇచ్చే సమయానికి వారు అకాల మరణం చెందారు . వారి మరణించిన తరువాత ప్రభుత్వాలు మారాయి గాని గ్రామీణ వైద్యులకు మాత్రం న్యాయం జరగలేదని అన్నారు . గుర్తింపు పత్రాల విషయంలో జాప్యం జరిగింది అని మళ్ళీ ఇన్నాళ్లకు రేవంత్ రెడ్డి రూపంలో వై ఎస్ ఆర్ కనిపిస్తున్నారని మళ్ళీ మా కోసం బతికి వచ్చినట్టు ఉంది అని అన్నారు .

## మొహర్రం శుభాకాంక్షలు తెలిపిన టీజేయూ జిల్లా అధ్యక్షుడు షానూర్



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండల కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీ జే యూ ) జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టులకి మొహర్రం శుభాకాంక్షలు తెలిపారు . త్యాగానికి ప్రతీక మొహర్రం అని అన్నారు . ధర్మ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వారికి గుర్తుగా 10 రోజులు జరుపుకునే గొప్ప పండుగ మొహర్రం అని అన్నారు . కుల మతాలకు సంబంధం లేకుండా జరుపుకునే ఏకైక పండుగ మొహర్రం అని గ్రామీణ ప్రాంతాల్లో పీర్ల పండుగ కున్న ప్రత్యేకతే వేరు అని అన్నారు . పీర్ల పండుగ వచ్చిందంటే చాలు బడి బంద్ చేసి రోజంతా పీర్లతోనే గల్లీ గల్లీ తిరిగే వాళ్ళమని బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు . పీర్లతో తిరుగుతుంటే ఆ సంతోషం సరదా మాటల్లో చెప్పలేమని అన్నారు .

## నేరడ గ్రామంలో ఘనంగా జరిగిన పీర్ల పండుగ



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

త్యాగానికి ప్రతిరూపమైన ఇమామ్ హస్సన్, హుస్సేన్ బలిదాన గుర్తుచేసుకుంటూ నేరేడ గ్రామంలో ఘనంగా పీర్ల పండగ నిర్వహించారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం లోని నేరేడ గ్రామం లో మొహరం పండుగ చాలా ఘనంగా నిర్వహించారు. ఇక్కడ దాదాపు వంద సంవత్సరాలు పైగా పండుగ నిర్వహిస్తున్నారు. కులమతాలకు అతీతంగా గ్రామంలో ప్రతి ఒక్కరు పాల్గొని పండుగ 10 రోజులపాటు నిష్టగా నిర్వహించారు. ఇక్కడ అన్ని కులాల వారు కలిసి భయభక్తులతో పండుగ జరుపుకుంటారు. ఈ ఊరిలో ముఖ్యంగా మొహర్రం చంద్రోదయం కనబడిన రోజు నుండి ఆషురా రోజు వరకు మద్యము, మత్తు పానీయాలు మరియు మాంసాహారం ముట్టరు. ఈ సాంప్రదాయ గ్రామంలో అన్ని కులాల వారు పాటిస్తారు. బుధవారం పండుగ చివరి రోజు కావడము వలన పీర్ల ను గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. ప్రతి ఒక్కరూ ఇమామ్ హస్సన్, హుస్సేన్ ఆశీర్వాదం తీసుకొని బెల్లంతో తయారు చేసిన పానకము నీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలస్యం నరసింహారావు (పటేల్), ఆలస్యం మధు, ప్రసాద్, పెద్ద నరసింహారావు, మాజీ సర్పంచ్ మాజీ జిల్లా రైతు నాయకులు మంకెన రమేష్, వంకాయలపాటి సాయి, కిలారు భూషయ్య,ఆలస్యం నాగేశ్వరావు, వంకాయలపాటి పెద్ద వెంకయ్య, ముస్లిం గ్రామ పెద్దలు సౌందు సాహెబ్, షేక్ అఫ్జల్, పెద్ద ముజవర్ మదర్ సాహెబ్, షేక్ మీరా (పంగిడి బుజ్జ),ఎంపీటీసీ కొల్లి యామిని, మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాల్ రావు, గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యం, ఆలస్యం రాములు, దూసరి నేతాజీ, షేక్ జాని మీయ (రామాపురం), వడ్డేపుడి ముత్తయ్య, చెవుల ఖాదర్ బాబు ,వడ్డేపుడి క్రిష్ణ, వడ్డేపుడి బాబు, రాగం లింగబాబు, చెవుల ప్రసాద్, చేవుల తిరపయ్య, కోట బుచ్చాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ డిక్లరేషన్ లో తెలిపినట్లుగా తెలంగాణ ప్రభుత్వం రైతురుణమాఫీ చేస్తున్నందుకు సీఎం కి ధన్యవాదాలు



తరంగాలు ,ఆలేరు ఆర్సీ

రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో తెలిపిన ట్లుగానే తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ చేసిన రేవంత్ రెడ్డికి బట్టి విక్రమార్కకి మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్యకి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి ధన్యవాదాలు తెలుపుతూ గురువారం రోజు మధ్యాహ్నం 3'గంటలకు యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పాదాల వరకు ర్యాలీ కార్యక్రమం ఉన్నందున ప్రతి కార్యకర్త ఎంపీపీలు కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు సర్పంచులు ఉప సర్పంచ్లు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు బూత్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళ కాంగ్రెస్ నాయకురాలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరు తప్పక హాజరుకావాలని యాదగిరిగుట్ట మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్ కోరారు.

## వ్యవసాయం దండగ కాదు పండగ ఇది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ విధానం

-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారు.గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని రైతులందరికీ ఒకే విడతలో రెండు లక్షల రుణమాఫీ చేస్తూ ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించబోతున్నారు. దేశ చరిత్రలో ఒకేసారి 31 వేల కోట్ల రైతురుణమాఫీ చేసిన రికార్డు మన ప్రభుత్వం సొంతం కాబోతుంది. కావున ఇంత గొప్ప కార్యక్రమంలో భాగంగా నేడు (తేదీ 18-7-2024 గురువారం రోజు)ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొని రుణమాఫీ సంబరాలలో పాల్గొని రైతుల్లో విశ్వాసం నింపవలసిందిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పత్రికలకు విడుదల చేసిన ప్రకటన ద్వారా కోరినారు.

## డీఎస్సీ పరీక్ష కేంద్రం వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ అమలు

-డిఎస్పీ రెహమాన్..



తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి :

కొత్తగూడెం జిల్లా పరిధిలో జులై 18 నుంచి ఆగష్టు 5 వరకు జరిగే డీఎస్సీ పరీక్షల నేపథ్యంలో అబ్దుల్ కలాం ఇంజినీరింగ్ కళాశాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తెలిపారు.జులై 18 తేది నుండి ప్రతి రోజు రెండు సెషన్‌లలో, ఉదయం 09:00 నుండి 12:00 మధ్యాహ్నం మరియు 2:00 పీఎం నుండి 05:00 పీఎం వరకు జరగనున్న డిఎస్సి పరీక్ష సందర్భంగా ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 అంక్షలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని,ఎలాంటి సభలు,సమావేశాలు,ర్యాలీలకు, మైకులు,డిజేలతో ఉరేగింపులు,ధర్నాలు,ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు డిఎస్పీ తెలియజేసారు.పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘా ను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మంద కృష్ణ మాదిగకు కృతజ్ఞతలు చెప్పిన పడాల శ్రీనివాస్



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్వకేట్ పడాల శ్రీనివాస్ పటేల్ తమ్ముడు పడాల శ్రీకాంత్ - స్వాతి దంపతుల కుమారుడు పడాల మితాన్ష్ పటేల్ పుట్టినరోజు సందర్భంగా ఏంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పడాల శ్రీనివాస్ గృహానికి విచ్చేసి వారి అమూల్యమైన ఆశీస్సులు అందజేశారు. ఏంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తమ విలువైన సమయాన్ని కేటాయించినందుకు , వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు మరియు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన న్యాయవాది పడాల శ్రీనివాస్ పటేల్.

## మిర్యాలగూడ కోర్టులో ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాదిగా కంచుకొమ్మల శ్రీనివాస్



తరంగాలు/అడవిదేవులపల్లి:

అడవిదేవులపల్లి మండలానికి చెందిన న్యాయవాది కంచు కొమ్ముల శ్రీనివాస్ మిర్యాలగూడ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు.నా నియమాకానికి సహకరించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు.

## రైతు రుణమాఫీని హర్షిస్తూ నేడు పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ర్యాలీలు

### -పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జితం దయాకర్ రెడ్డి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం,పాలేరు :**
జూలై 18వ తేదీ గురువారం నుండి రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీని హర్షిస్తూ పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాలుగు మండలాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి ట్రాక్టర్ ర్యాలీలకు పిలుపునిచ్చినట్టు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నేలకొండపల్లి మండలంలో సత్యసాయిబాబా ఆలయం నుండి నేలకొండపల్లి మార్కెట్ యాడ్ వద్ద గల రైతు వేదిక వరకు, కూసుమంచి మండలంలో పాలేరు నుండి కూసుమంచి రైతు వేదిక వరకు, ఖమ్మం రూరల్ మండలంలో మద్దులపల్లి నుంచి పొన్నెకల్ రైతు వేదిక వరకు, తిరుమలాయపాలెం మండలంలో పిండిప్రోలు నుండి దమ్మాయిగూడెం రైతు వేదిక వరకు ట్రాక్టర్ ర్యాలీని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ర్యాలీ అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆయా రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో లబ్దిదారులు, రైతులు పాల్గొంటారన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని రుణమాఫీని లాంఛనంగా ప్రారంభించి నేరుగా లబ్ధిదారులు, రైతులతో ప్రసంగిస్తారని తెలిపారు. కావున నాలుగు మండలాలకు చెందిన రుణమాఫీ లబ్ధిదారులు, రైతులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దయాకర్ రెడ్డి కోరారు.

## డి ఎస్ సి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

### -పోలీస్ కమిషనర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం కమిషనరేట్ పరిధిలో జులై 18 నుంచి ఆగష్టు 5 వరకు జరిగే డి ఎస్ సి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు ఖమ్మంలోని 6 పరీక్ష కేంద్రాలలో జులై 18 తేది నుండి ప్రతి రోజు ఉదయం రెండు సెషన్‌లలో, ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు, మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 05:00 వరకు కమిషనరేట్ పరిధిలో నిర్వహించే పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 అంక్షాలు అమలలో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు,డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు.ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్‌గా నేరెళ్ల శారద





**తరంగాలు/హైదరాబాద్:**
తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్‌గా నేరెళ్ల శారద బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బుద్ధ భవన్ లోని కమిషన్ కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి మహిళా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నీటిపారుదల, పౌర సరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, పద్మావతి రెడ్డి, వినోద్.. ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేరెళ్ల శారద మాట్లాడుతూ.. తనపైన నమ్మకం ఉంచి మహిళా కమిషన్ చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.మహిళలపైన జరుగుతున్న అకృత్యాలను నివారించేందుకు చర్యలు చేపడతా మని చెప్పారు. మహిళల సంరక్షణతో పాటు పురుషులు స్త్రీలను గౌరవించే విధంగా పని చేస్తానని అన్నారు. మహిళా కమిషన్ సమీక్ష సమావేశం తరువాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.

# పాలేరు నియోజవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన

**-పైనంపల్లి, జక్కేపల్లిలో నూతన చెక్ డ్యాంల నిర్మాణానికి స్థల పరిశీలన**
**-కూసుమంచి మండలంలో పలు కుటుంబాలకు పరామర్శ**
**-పెద్దతండా గ్రామంలో ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల సందర్శన**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల్ :**
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి , ఖమ్మం రూరల్ మండలాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలం రామచంద్రాపురం లో ఉన్న చెక్ డ్యాం ఎత్తు పెంచే అంశంతో పాటు రామచంద్రాపురం, పైనంపల్లి గ్రామాల మధ్య నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అనంతరం కూసుమంచి మండలం జక్కేపల్లి లో కూడా నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అలాగే ఈశ్వరమదారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి తండ్రి చనిపోగా దశదిన కర్మకు, జుజ్జులరావు పేట లో కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద తండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల ను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి వారి సమస్యలను తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. నేలకొండపల్లి మండల నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, కూసుమంచి మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, మంకెన వాసు, పెంద్ర అంజయ్య, జూకూరి గోపాల్ రావు, హఫీజుద్దీన్ రమేష్ రెడ్డి, జీవన్ రెడ్డి, యడవల్లి రామి రెడ్డి, చాట్ల పరుశురాం, వినోద, బాసు, మంచా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**-వారిపై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలి**
**-శంతన్ రామరాజు**
**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు**



**తరంగాలు/మహబూబాబాద్:**
ప్రభుత్వ పథకాలను హేళన చేస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించి సమాజంలో ఆశాంతులు సృష్టిస్తున్న బీఆరెస్ నాయకులపై క్రిమినల్ కేసులు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు పోలీసులను కోరారు.రైతు రుణమాఫీతో పాటు ప్రభుత్వంపై అసత్యారోపణలు చేస్తూ కుట్రలు కుతంత్రాలకు పాల్బడుతున్న బీఆరెస్ నాయకులపై శంతన్ రామరాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ పదేండ్లు అధికారంలో వున్న బీఆరెస్ పార్టీ నేతలు అధికారం కోల్పోయిన కడుపు మంటతో రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్నారన్నారు. పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా పరీక్షలు సైతం సక్రమంగా నిర్వహించలేని బీఆరెస్ నేతలకు ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ప్రతి రోజూ ప్రభుత్వంపై విషం కక్కుతున్న కేటీఆర్, హరీష్ రావులు తమఓటమిపై పోస్టుమార్టం చేసుకుంటే మంచిదని ఎద్దేవా చేసాడు. పొద్దున లేసింది మొదలు ప్రభుత్వాన్ని పడగొడతాం అంటూ రేవంత్ రెడ్డిపై కారుకూతలు కూస్తున్న బీఆరెస్ నేతల్లారా మీరు 'కూలగోడితే కూలి పోవడానికి ఇది వరంగల్ సెంట్రల్ జైలు కాదు.. ఐదుకోట్ల ప్రజల గుండె చప్పుడు" అని సవాల్ విసిరారు. పదేండ్లు మీనిరంకుశ పాలనలో వున్న ప్రజలు ఇప్పుడు పచ్చగా ఉంటే చూసి ఓర్చుకోలేక జనం మధ్య చిచ్చుపెట్టి విద్యార్థులను, నిరుద్యోగులను, రైతులను రెచ్చ గొడుతున్నారని ఆగ్రహం వెళ్ళగక్కారు. ఆరు గ్యారంటీలను అపహాస్యం చేస్తున్న మీరు పదేండ్లు ప్రజలకేంచేశారో చెప్పాలని నిలదీశారు. మిగులు బడ్జెట్తో మొదలైన తెలంగాణ ప్రస్థానాన్ని అప్పుల కుంపటిగా మార్చి అవినీతి పాలన చేసిన మీ బ్రతుకులకు జైళ్ళే సరైనవని దుయ్యబట్టారు. మీరు చేసిన కరంటు దోపిడీకి శిక్ష తప్పదని అన్నారు. రైతు రుణమాఫీపై పిచ్చి కుక్కలు మొరిగినట్లు మొరుగుతున్న బీఆరెస్ నాయకులను ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చికిత్స చేయించాలన్నారు. మీరు చేసిన అరాచకాని పరాకాష్ట మీ ఓటమే అనే విషయాన్ని మర్చి పోయారన్నారు. తెలంగాణ ప్రజల సంతోషాన్ని కల్లుండి చూడలేని, చెవులుండి వినలేని, నోరుండీ మాట్లాడలేని మిమ్మల్ని చూస్తుంటే జాలేస్తుందని అన్నారు. ఇకనైనా సోయి తెచ్చుకొని ప్రభుత్వంపై కుట్రలు కుతంత్రాలు నిందలు ఆపాలని లేకుంటే జనం చేతుల్లో పచ్చడి కావడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ రాములు నాయక్, నారాయణ్ సింగ్, గండ్రాతి మల్లేష్, గుంజే హన్మంతు, బొల్లు రాజు, రాము, కొండి సాయికిరణ్, రామరాజు ఉపేందర్, రావిశెట్టి చంద్రశేఖర్, ప్రవీణ్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ధంసలాపురం వద్ద ఖమ్మం టూ దేవరపలి గ్రీన్ ఫీల్డ్ హైవే ఎంట్రీ ఎగ్జిట్

### -గ్రీన్ ఫీల్డ్ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ మరియు ఇతర అధికారులతో డిజైన్స్ పై మంత్రి తుమ్మల కు రెండు డిజైన్లు అధికారులు సమర్పించారు.రైతులు నష్టపోకుండా తక్కువ భూసేకరణ ఉండే డిజైన్ పరిశీలించి ఆ డిజైన్ ఆమోదించాల్సింది గా ఉన్నతాధికారులకు మంత్రి తుమ్మల సూచనలు ఇచ్చారు.త్వరగా భూ సేకరణ చేసి నేషనల్ హైవే అధికారులకు అప్పగించాల్సింది గా జిల్లా కలెక్టర్ కు మంత్రి తుమ్మల సూచనలు ఇచ్చారు.ధంసలాపురం హైవే ఎంట్రీ ఎక్సిట్ డిజైన్స్ త్వరగా ఆమోదింపచేసి ఖమ్మం దేవరపల్లి హైవే మిగిలిన పనులు పూర్తయ్యే లోపు ధంసలాపురం బ్రిడ్జి ఎంట్రీ ఎక్సిట్ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్. ఎచ్. ఏ. ఐ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ముదిగొండ టూ వెంకటగిరి మధ్య బ్లాక్ స్పాట్స్ ఉన్నందున నాలుగు లైన్ల రహదారిగా విస్తరించి స్టేట్ హైవే కు అప్పగించాల్సిందిగా రీజనల్ ఆఫీసర్ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ కు చెందిన రజాక్ కు మంత్రి తుమ్మల లేఖ రాశారు.

## మార్కెట్లో నాణ్యతకు బ్రాండ్ గా విజయ ఆయిల్ ను నిలపాలి

### -తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి





**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న విజయ ఆయిల్ ప్యాకింగ్ స్టేషన్ పనులను వేగవంతం చేయాలని,ఆయిల్, ప్యాకింగ్ సెక్షన్ నాణ్యత పెంచాలని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి అధికారులను ఆదేశించారు.రంగారెడ్డి జిల్లా అరంఘడ్ లోని విజయ ఆయిల్ ప్యాకింగ్ స్టేషన్ ను ఆయిల్ ఫెడ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. మార్కెట్లోనాణ్యతకు మారుపేరుగా సన్ ఫ్లవర్, ఫాం ఆయిల్ ను విజయ ఆయిల్ ను బ్రాండెడ్ గా వుండేలా చేయాలని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆకాంక్షించారు.అవసరమైన అత్యాధునిక టెక్నాలజీ, అన్ని వసతులను కూడా కార్పొరేషన్ తరపుకు అందిస్తామన్నారు.ధర తక్కువ అని కల్తీ నూనేలు కోని ఆరోగ్యాలను పాడు చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. ప్రతి ఒంటింట్లో ఆరోగ్య లక్ష్మీ అయిన విజయ నూనె ను వుండేలా కార్పోరేషన్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకునే ఆయిల్ బదులు ఇక్కడే రైతులను ప్రొత్సహించి ఆయిల్ ఫాం,నూనె గింజల సాగుకు ప్రభుత్వాలు ప్రాధాన్యత పెట్టుకున్నందున ప్రతి విభాగం మేరుగైన సేవాలు. నాణ్యత పాటించినపుడే అంతర్జాతీయ మార్కెట్ పోటిలో నిలబడగలమన్నారు. ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకునే ఆయిల్‌పై కేంద్రం సెస్ విధిస్తే మన రైతుల ఆయిల్ పామ్‌కు ధర పెరిగి లాభం చేకూరుతుందన్నారు. ఈ దిశగా కేంద్రం పై ఇక్కడి బీజేపీ ఎంపీలు ఒత్తిడి తేవాలన్నారు.

# అసమానతలను చట్టబద్ధం చేసిన అధర్మ శాస్త్రాలను తిరస్కరించాలి

-సామజిక పీడన ఆర్థిక దోపిడీని ఏకకాలంలో అంతం చేయాలి
-కులవివక్షను సమర్థించే బీజేపీని నిరోధించాలి
-దళిత శోషన్ ముక్తి మంచ్ జాతీయ ఉపాధ్యక్షులు బి వి రాఘవులు




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

దేశంలో అసమానతలను చట్టబద్ధం చేసిన అమానవీయ అధర్మశాస్త్రాలను ప్రతి ఒక్కరు తిరస్కరించాలని, సామాజిక పీడన ఆర్థిక దోపిడీకి వ్యతిరేక ఏకకాలంలో ప్రతిఘటన ఉద్యమాలు నిర్మించాలని దళిత్ సోషల్ ముక్తి మంచ్ (డి ఎస్ ఎం ఎం) జాతీయ ఉపాధ్యక్షులు బివి రాఘవులు పిలుపునిచ్చారు.బుధవారం హనుమకొండ దీపా విద్యుత్ భవన్ లో నిర్వహిస్తున్న కెవిపిఎస్ రాష్ట్రస్థాయి సామాజిక శిక్షణా తరగతుల్లో కులం వర్గం అనే అంశంపై ఆయన క్లాస్ బోధించారు.కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కులం పేరుతో మనుషుల్ని ముక్కలు చేసి వాటిని వంశపారంపర్యంగా అసమానతల్ని చట్టబద్ధం చేసిన దుర్మార్గ శాస్త్రాలను ప్రతి ఒక్కరు తిరస్కరించాలన్నారు భూమి చదువు ప్రకృతి వనరులను మెజారిటీ ప్రజలకు దక్కనీయకుండా చేసిన ఆ తప్పుడు శాస్త్రాల వల్లే దేశం నేటికీ వెనుకబడి ఉందన్నారు దేశ అభివృద్ధికి ఆటంకంగా కులం నిలిచిందన్నారు.కుల వివక్ష అంటరానితనాన్ని సంపూర్ణంగా సమర్థించే రాజకీయ పార్టీ బిజెపి కేంద్రంలో అధికారంలో ఉందన్నారు బిజెపి విధానాలను బలపరిచే వాళ్ళు కులఅసమానతల్ని అంగీకరించడం, సమర్థించడమేనని చెప్పారు దళితులు బలహీన వర్గాలపై రోజురోజుకి పెరుగుతున్న దాడులు దౌర్జన్యాలను బిజెపి ఖండించిన పాపాన పోలేదన్నారు బిజెపి అధికారంలో ఉన్నప్పుడల్లా రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థలు నాశనం చేయడానికి ఒక పథకం ప్రకారం కుట్ర చేస్తుందన్నారు.దేశంలో కీలక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం,కార్పొరేట్ శక్తులకు అమ్మడం ద్వారా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బీజేపీ పని చేస్తుందన్నారు.ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించకుండా సామాజిక న్యాయం ఎలా సిద్ధిస్తుందన్నారు బిజెపి 10 ఏళ్ల పాలనలో దళితులు మహిళలు మైనారిటీలపై రెట్టింపు స్థాయిలో దౌర్జన్యాలు పెరిగాయన్నారు దేశవ్యాప్తంగా 20 శాతం ఉన్న దళితులకు బడ్జెట్లో జనాభా దామాషా ప్రకారం ఎందుకు నిధులు కేటాయించలేదో బీజేపీ సమాధానం చెప్పాలన్నారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఎందుకు నీరుగార్చారో జవాబు చెప్పాలన్నారు. దళితుల్లో అత్యధికలు రెక్కల కష్టం మీదనే జీవిస్తున్నప్పటికీ వారి జీవన ప్రమాణాలు ఎందుకు మెరుగుపరచలేకపోతున్నారని విమర్శించారు. స్వాతంత్రం తరువాత కూడా దళితులు అమానుష కులవివక్ష అనుభవించడం అంటే పాలకులు చూపిన వివక్షకు కారణం కాదా అని ప్రశ్నించారు బిజెపి మనువాద విధానాలను సామాజిక ప్రజాస్వామిక అభ్యుదయ శక్తులు సమైక్యంగా ప్రతిఘటించాలన్నారు దేశ ప్రజల రక్షణ కవచంగా ఉన్న రాజ్యాంగం ప్రమాదంలో పడిందని చెప్పారు. హిందూ మతం ప్రమాదంలో ఉన్నదని బిజెపి నేతలు పదే పదే వల్లిస్తున్నారని కానీ హిందువులు బిజెపి విధానాల వల్ల ప్రమాదంలో ఉన్నారని ఆయన చెప్పారు. మతం ప్రమాదంలో ఉంటే పెద్ద సమస్య కాదని కానీ మనిషి ప్రమాదంలో ఉంటే దేశం తీవ్రమైన సమస్యను ఎదుర్కొంటుందన్నారు కులా అనిచివేత దౌర్జన్యాలు అన్నిటికి వ్యతిరేకంగా కలిసి వచ్చే అన్ని శక్తుల్ని రాజ్యాంగ లౌకిక విలువల పరిరక్షణ కోసం విశాల ఐక్యవేదిక ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు సంఘ నిర్మాణం పని పద్ధతులు అనే అంశంపై క్లాస్ బోధించారు.ఈ క్లాసులలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జాన్ వెస్లీ టి స్కైలాబ్ బాబు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద సంపత్ పల్లేర్ల లలిత నందిపాటి మనోహర్ ఆరూరి కుమార్ డి రాధాకృష్ణ డి రామ్మూర్తి కోట గోపి టి సురేష్ దుర్గం దినకర్ ఎం ప్రకాష్ కరత్ హనుమకొండ జిల్లా నాయకులు ఓరుగంటి సాంబయ్య దూడేపాక రాజేందర్ కనకం కావ్య శ్రీ, రాంబాబు,దాసరి నరేష్ అర్షం రామ్ కి, గబ్బెట రామ్ కుమార్ ముదుసు నారాయణ ,కుమార్ రమేష్, జ్యోత్స్న,విజయ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సమగ్ర కులగణన యాత్రను విజయవంతం చేద్దాం

-నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



తరంగాలు/నర్సంపేట:

రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బిసి రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచే వరకు ఉద్యమం కొనసాగుతుందని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డేగల శ్రీనివాస్ అన్నారు.బుధవారం నర్సంపేట పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి సభలో సమగ్ర కులగన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతానికి బీసీ రిజర్వేషన్లను పెంచుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందన్నారు. ఆ హామీని గుర్తు చేయడానికి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి నుంచే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 17 రోజులపాటు చేపట్టిన సమగ్ర కుల గణన యాత్రలో భాగంగా ఈనెల 18న వరంగల్ హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ హాల్ లో సమగ్ర కుల గణన యాత్ర సభ నిర్వహించడం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు.ఈ సభకు వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా బీసీ కులాలకు చెందిన వారు కులాలకు అతీతంగా, పార్టీలకతీతంగా ఏకమై సమగ్ర కుల గణన సాధన యాత్ర సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చెన్నూరి రవి, ఓడపల్లి రమేష్, బేతి భాస్కర్, శీరంశెట్టి రాజేందర్, మర్రి క్రాంతి, బ్రహ్మచారి, యాట మోహన్, నీల సుధాకర్, కొలిపాక సుధాకర్, గొర్రె వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# వేయ్యి స్తంభాల దేవాలయంలోని రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకున్న

-కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం రోజు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హనుమకొండ లోని వెయ్యి స్తంభాల దేవాలయం లోని రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కూడా చైర్మన్ ఆలయ అభివృద్ధి, స్థితిగతులపై ఆలయ ఈవో, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ తో చర్చించారు. అతి పురాతన కాకతీయుల నాటి ఎంతో ప్రాశస్త్యం గల దేవాలయంగా ఆలయం ప్రసిద్ధిపొందిందన్నారు.

# రానున్న రోజుల్లో ఎలెక్ట్రిక్ వాహనాలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది

-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



తరంగాలు/పరకాల:

రానున్న రోజుల్లో ఎలెక్ట్రిక్ వాహనాలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.బుధవారం పరకాల పట్టణ కేంద్రంలో నూతనంగా ఏడిఎంఎస్ ఈ బైక్ షోరూమ్ ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన షోరూం ను ప్రారంబించి,షోరూం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై శ్రీనివాస్ కు న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగిస్తాం







- ఎస్సై శ్రీనివాసుది ముమ్మాటికి ప్రభుత్వ హత్యనే!
- దళిత అధికారులు పోలీసులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు..అండగా ఉంటాం!
- శ్రీనివాస్ భార్యకు గ్రూప్ వన్ ఉద్యోగంతో పాటు కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్!

తరంగాలు ప్రతినిధి/నల్లబెల్లి:

ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకుడైన సీఐ జితేందర్ రెడ్డి ని ఉద్యోగం నుండి తొలగించి అరెస్టు చేసి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని ప్రముఖ న్యాయవాది,అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ అన్నారు. బుధవారం నల్లబెల్లి మండలంలోని నారక్కపేటలో ఏర్పాటుచేసిన ఎస్ఐ శ్రీనివాస్ యాదిసభకు హాజరై నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సై శ్రీనివాస్ ను సిఐ జితేందర్ రెడ్డి తో పాటు మరో నలుగురు కానిస్టేబుళ్లు వేధించడం వల్లనే ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు.దళిత అధికారులు, పోలీసులు నిజాయితీతో ప్రభుత్వ విధులను నిర్వర్తిస్తుంటే అగ్రవర్ణ,అగ్రకుల లకు చెందినవారు జీర్ణించుకోలేకపోతున్నారని, వారిని అవహేళన చేస్తూ, వేధింపులకు గురి చేస్తున్నారని, ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ దళిత అధికారులు ఆత్మ స్థైర్యాన్ని కోల్పోవద్దని న్యాయపోరాటం చేయాలని వారికి ఏబిఎస్ తో పాటు ఇతర సామాజిక కుల, ప్రజా సంఘాలు అండగా ఉంటాయని స్పష్టం చేశారు.శ్రీనివాస్ మృతిపై సిబిఐతో విచారణ జరపాలని, దోషులందరినీ కఠినంగా శిక్షించాలని, ఆయన భార్యకు గ్రూప్ వన్ ప్రభుత్వ ఉద్యోగంతో పాటు కుటుంబానికి కోటి రూపాయలు పరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత,సామాజిక, ప్రజాసంఘాలను కూడగట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చుంచు రాజేందర్,మాదాసి సురేష్, కొమ్ముల కరుణాకర్, నాయకులు బౌతు రాధ, మాడుగుల రజిత,గుండాల సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఖమ్మం డిపో డి.ఎం గా పి.దినేష్ కుమార్ బాధ్యతల స్వీకారం

-పుష్పగుచ్చంతో స్వాగతం పలికిన ఎస్ డబ్ల్యు ఎఫ్ ప్రతినిధులు



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

ఆర్టీసీ ఖమ్మం డిపో నూతన మేనేజర్ (డి.ఎం)గా పి.దినేష్ కుమార్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఆర్టీసీ నిజామాబాద్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) గా బాధ్యతలు నిర్వర్తిస్తూ డిపో మేనేజర్ గా పదోన్నతి పొంది బుధవారం మధ్యాహ్నం ఖమ్మం డిపో మేనేజర్ ఛాంబర్ లో నూతన డిపో మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పి.దినేష్ కుమార్ ను ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. తొలి ఏకాదశి పండుగ పర్వదినాన డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించటం సంతోషదాయకమని వారి పదోన్నతి ఉద్యోగ ప్రస్థానం విజయవంతం కావాలని “ఆల్ ద బెస్ట్ సార్”అంటూ ఎస్ డబ్ల్యు ఎఫ్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.తనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపిన అందరికీ నూతన డిపో మేనేజర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి,ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు,ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య,సీనియర్ నాయకులు మిర్యాల వెంకటేశ్వర్లు,గడ్డం అయోధ్య,అనంతారం ఏసోబు,వికే రావు,గడ్డం వెంకయ్య ఆర్టీసీ ఉద్యోగుల పొదుపు,పరపతి సహకార సంఘం (సిసిఎస్) ప్రతినిధి గుండు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

**-శాఖంబరి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన భ్రమరాంబదేవి**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు దంపతులు**





తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానములో తొలిఏకాదశి పండుగ సందర్భంగా ఉ.5 నుండి 7 వరకు మహాగణపతి పూజ,మహాన్యాసక పూర్వక రుద్రాభిషేకం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. గత సంవత్సరం మాదిరిగా ఆకేరు వాగు నుండి కొత్త జలాలను అర్చక స్వాముల వేద మంత్రోచ్ఛరణతో తీసుకువచ్చి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయడం జరిగిందన్నారు.ఉ.7 నుండి12 వరకు గ్రామస్థులు బిందెలతో నీరు తెచ్చి లింగానికి అభిషేకం చేశారని,ఉ.7గం నుండి అమ్మవారు శాకాంబరీ అలంకరణలో(వివిధ కూరగాయలతో అలంకరణ) భక్తులకు దర్శనమిచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు దంపతులు, పలువురు నాయకులు గ్రామస్తులు శ్రీ స్వామి వారిని అమ్మ వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్ ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు ప్రభుత్వం అండగా నిలవాలి

**-వరంగల్ నిరుద్యోగ ఉద్యమ కళాకారుల కమిటీ ఎన్నిక**



తరంగాలు ప్రతినిధి/వరంగల్ :

తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కళాకారులు ఆటపాటలతో,గోసి గొంగడేసుకుని,డప్పు సంకనేసుకుని గళం విప్పి గర్జించి తమ పాటలతో ప్రజలను చైతన్యవంతుల్ని చేసి తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రజలు ఏ విధంగా బాగుపడతారో వివరిస్తూ, ఆటపాటలతో ఉద్యమాన్ని ముందుకు నడిపించిన తెలంగాణ ఉద్యమ కళాకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 550 మందికి ఒక సాంస్కృతిక సారథిని ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించి కళాకారులకు అండగా నిలిచింది.తెలంగాణ రాష్ట్రంలో ఆడి పాడింది 550 మంది కాదు వేలాది మంది ఉన్నారు.అందరికీ న్యాయం జరగాలి. కీలకంగా పనిచేసిన వారిని గుర్తించాలి.ఇంకా 1000 పోస్టులు పెంచాలని గత పది సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వాన్ని విన్నవించుకుంటూ ఉపాధి లేక పని లేక కళాకారుల బ్రతుకులు కుటుంబాలను పోషించుకోలేక దుర్భరమైన స్థితిలో ఉన్నాయని కళాకారుల గోడు వెల్లబుచ్చుకుంటూ పోరాటం చేస్తున్న విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలిసిందే.అందులో భాగంగానే కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్ర సీఎంరేవంత్ రెడ్డి కళాకారులకు అండగా ఉంటాం అని హామీ ఇవ్వడం వల్ల అన్ని జిల్లాలలో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తూ కళాకారులను ఐకమత్యం చేస్తూ ముందుకు సాగుతున్న ఈ క్రమంలో మంగళవారం రోజున వరంగల్ జిల్లా కేంద్రంలోని బాపూజీ హాల్ లో వరంగల్ నిరుద్యోగ కళాకారులు నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడ్డం సుధాకర్, గౌరవధ్యక్షులు బుల్లెట్ వెంకన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ పాలాటి రాజు దమ్మన్నపేట,జిల్లా కార్యదర్శి బిర్రు సురేందర్,ప్రచార కార్యదర్శి గడ్డం హరిబాబు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.జిల్లా అధ్యక్షులుగా పాలాటి రమేష్ దమ్మన్నపేట, ఉపాధ్యక్షులు భాస్కూరి రాజు,ప్రధాన కార్యదర్శి రాపర్తి యాకూబ్,కోశాధికారి గుండెకారి సునీల్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద రాజేందర్,మైదం సుహాసిని,చిన్నపెల్లి ప్రభాకర్,గడ్డం చిరంజీవి, సహాయ కార్యదర్శిలు,వరపట్ల రాజు,రవి,గడ్డం కుమారస్వామి,సుధమల్ల అశోక్,యాడ చంద్రకళ, వల్లందాస్ రంగన్న,తాటికాయల మహేందర్, గుడికందుల క్రాంతి లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

# తెలంగాణ సరిహద్దు మహారాష్ట్రలో భారీ ఎన్కౌంటర్

**-12మంది మావోయిస్టుల మృతి**
**-భారీగా ఆటోమేటిక్ నూతన సాంకేతిక ఆయుధాలు స్వాధీనం**
**-దళ ఇన్చార్జితో పాటు మరొక అగ్రనేత మృతి చెందినట్లు గుర్తించిన పోలీసులు**
**-మధ్యాహ్నం నుండి సాయంత్రం 6గంటల వరకు కొనసాగిన ఎదురు కాల్పులు**
**-సి60 బెటాలియన్ ఎస్సై, ఒక జవాన్ కు బుల్లెట్ గాయాలు, చికిత్స కోసం నాగపూర్ తరలింపు**
**-ఎన్కౌంటర్ ప్రదేశంలో కొనసాగుతున్న సోదాలు**



తరంగాలు ప్రతినిధి మహాదేవపూర్/భూపాలపల్లి

తెలంగాణ సరిహద్దు మహారాష్ట్ర, గడుచరల్లీ జిల్లా వడోలి ఛత్తీస్గఢ్ సరిహద్దు గ్రామం అడవుల్లో మావోయిస్టులు క్యాంపింగ్ లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారంతో డిప్యూటీ ఎస్పీ ఆపరేషన్ నేతృత్వంలో 7సి60 బెటాలియన్లు రంగంలోకి దిగడంతో, మావోయిస్ట్,పోలీసుల మధ్య భీకర పోరు మధ్యాహ్నం ఒంటి గంటకు మొదలు కావడంతో 12మంది మావోయిస్టులు మృతి చెందడం జరిగినట్లు సమాచారం. పోలీస్ మరియు మావోయిస్టుల మధ్య సాయంత్రం 6గంటల వరకు ఎదురు కాల్పులు ఆపకుండా కొనసాగడం జరిగిందని, ఇంకా పోలీసులు సోదాలు నిర్వహించడం జరుగుతున్నట్లు సమాచారం. మావోయిస్ట్ కాల్పుల్లో సి60 బెటాలియన్ కు చెందిన ఒక ఎస్సైతో పాటు, జవాన్ కు బుల్లెట్ గాయాలు కావడంతో వారికి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా నాగపూర్ ఆసుపత్రికి తరలించారు. ఎన్కౌంటర్ ప్రదేశం నుండి, నూతన సాంకేతిక ఆయుధాల్లో ఒకటైన ఇన్సాస్1 కార్బన్ తో పాటు, మూడు ఏకే47, ఒకటి ఎస్.ఎల్.ఆర్ తో సహా ఏడు ఆటోమేటిక్ ఆయుధాలు ఇప్పటివరకు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది. పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన 12మంది మావోయిస్టుల్లో తిప్పగడ్డ దళం ఇన్చార్జి టీవీసిఎం లక్ష్మణ్ ఆత్రం, విశాల్ ఆత్రంగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం. మరి కొంతమంది మావోయిస్టులు ఎన్కౌంటర్ ప్రదేశ ప్రాంతంలో ఉన్నారా? అనే కోణంపై పోలీసులు సోదాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది..

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**-గూడూరు సీఐ బాబురావు**
**-వ్యాపారస్తులు డ్రైనేజ్ కాలువపై నిర్మించిన రేకుల షెడ్లు, నేమ్ బోర్డులు తొలగింపు కు కసరత్తు ప్రారంభం**
**-పలువురు దుకాణా యజమానులకు నోటీసులు జారీ**
**-జాతీయ రహదారిపై బారికేట్లు ఏర్పాటు**





తరంగాలు ప్రతినిధి/గూడూరు:

గూడూరులో రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని గూడూరు సీఐ బాబురావు సూచించారు. గూడూరు - మహబూబాబాద్, గూడూరు- నర్సంపేట 365 జాతీయ రహదారిపై బుధవారం గూడూరు పోలీసులు బారికేట్లను ఏర్పాటు చేశారు. పలు దుకాణాల యజమానులకు నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా గూడూరు సిఐ బాబురావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైనేజ్ కాలువలపై నిర్మించిన రేకుల షెడ్లు, నేమ్ బోర్డులను తొలగించాలని తెలిపారు. ఇప్పటికే పలు దుకాణాల యజమానులకు చెప్పడంతోపాటు నోటీసులు కూడా జారీ చేసినట్లు స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని దుకాణాల యజమానులపై చర్యలు తీసుకోవడం తప్పదన్నారు. రద్దీగా ఉండే ప్రాంతాలను గుర్తించి బారికేట్లను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా ఈ చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలకు తావివ్వకుండా, సురక్షిత ప్రయాణం జరిగేందుకు గూడూరు ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# గీత కార్మికులకు రక్షణ కవచాల పంపిణీ హర్షణీయం

**-రాష్ట్ర ప్రభుత్వానికి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ ,వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శాఖమురి ముఖేష్ చౌదరి**



తరంగాలు ప్రతినిధి/నర్సంపేట:

గీత కార్మీకుల కోసం కాటమయ్య రక్ష పథకం ద్వారా రక్షణ కవచాలను ఉచితంగా పంపిణీ చేయడం హర్షణీయమని యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శాఖమురి ముఖేష్ చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గీత కార్మీకులు ప్రమాదాలకు గురై చనిపోయిన సంఘటనలు చాలా వరకు రాష్ట్రంలో ఉన్నాయని అన్నారు.కానీ గత ప్రభుత్వం గీత కార్మికులను పట్టించుకోలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులను కాపాడుకోవాలని దృఢ నిశ్చయముతో రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్యా సేఫ్టీ మోకులు అందించడం పట్ల మండలం లోని గీత కార్మికుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.గతంలో పెండింగులో ఉన్న ఎక్స్ గ్రేసియా సుమారు 7కోట్ల 90 లక్షల రూపాయలను మంజూరు చేయడం సంతోష కరంగా ఉందని వారు అన్నారు.రాష్ట్రంలో కుల వృత్తులను బలోపేతం చేయడం వలన ఉపాధి అవకాశాలు వస్తాయని తాటి ఈత వనాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు.గీత కార్మికులకు అండగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కి ,నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డికి గీత కార్మికుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలగందుల రాజు ,ఖానాపూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పల్స ప్రశాంత్ గౌడ్, బుధరావుపేట యూత్ అధ్యక్షుడు మోలుకల మురళి, ఉపాధ్యక్షుడు మహమ్మద్ నజీర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చెడిపాక వినోద్, యూత్ నాయకులు, భూతం శ్రీను మాచర్ల ప్రేమ్ చెందు,బొల్లం హరీష్, చాట్ల వేణు,అక్రమ్, షరీఫ్, ప్రకాష్, వినయ్, నారగొని సాయి, కుమార్,సర్దార్,కమరుద్దీన్, జబ్బర్,నవీన్, రహీం, పరిటాల అఖిల్, అర్షద్, ఆఫ్రిద్, శ్రీకాంత్ ,నరేష్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని పరామర్శించిన కేటీఆర్

ఎల్బీనగర్ తరంగాలు

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని వాకబు చేశారు. కాగా, గత కొన్ని రోజులుగా సుధీర్ రెడ్డి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు.హైదరాబాద్ ఏఐజీ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని బుధవారం కేటీఆర్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్, సుధీర్ రెడ్డి సతీమణి కమల తదితరులు ఉన్నారు.



# మొహరం సవార్ల సందడి

ఇబ్రహీంపట్నంతరంగాలు



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో మొహర్రం ఉత్సవాలు ఘనంగా ముస్లిం సోదరులు నిర్వహిస్తున్నారు. మొహరం పండుగ నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల్లో సవార్ల సందడి నెలకొంది. మతసామర్యసానికి అతీతంగా అన్ని ప్రాంతాల్లోని ప్రజలు మొహరం వేడుకలు జరుపుకుంటున్నారు.సవార్లు, డోల్లు, దుమ్మిలతో ఊరేగింపులు నిర్వహించారు. యాచారం మండలం నక్కర్త మేడిపల్లి కి చెందిన భక్తులు పీరీలను ఊరేగించరు.అనంతరం పీరీలను నిమజ్జనం చేశారు.

## బిజినెస్

# ఆ మహీంద్రా కారుపై బంపర్ ఆఫర్.. ఏకంగా రూ.2.2 లక్షల వరకూ తగ్గింపు

భారతదేశంలో మహీంద్రా కార్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. అందువల్ల మహీంద్రా కార్లు అమ్మకాల్లో ఎప్పకప్పుడు రికార్డులను సెట్ చేస్తూ ఉంటాయి. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కొన్ని మోడల్స్ కార్లపై ఇటీవల మహీంద్రా కంపెనీ ఆఫర్లను ఇస్తుంది. మహీంద్రా ఎక్స్‌యూవీ 700 కారు రిలీజ్ చేసి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా మహీంద్రా మహీంద్రా ఆ కారుపై రూ. 2.2 లక్షల వరకు భారీ తగ్గింపులను ప్రకటించింది. అయితే ఈ తగ్గింపు పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటుంది. రేంజ్ టాపింగ్ ఏఎక్స్-7 వేరియంట్లకు మాత్రమే ఈ తగ్గింపు వర్తిస్తుంది. మహీంద్రా ఏఎక్స్-7 శ్రేణి రూ. 21.44 లక్షల ఎక్స్-షోరూమ్ ధరతో ప్రారంభమైంది. ఇప్పుడు తగ్గింపుతో ఈ కారు ధర రూ. 19.69 లక్షలకు లభిస్తుంది. టాప్- స్పెక్స్‌తో వచ్చే ఏఎక్స్-7 లగ్జరీ ఏడబ్ల్యూడీ వేరియంట్ తగ్గింపు ధరతో రూ. 24.99 లక్షలు లభిస్తుంది. ఈ నేపథ్యంలో మహీంద్రా ఎక్స్‌యూవీ 700 గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. తాజాగా తగ్గింపులతో బెంగళూరులో మహీంద్రా ఎక్స్‌యూవీ 700 టాప్-



ఆఫ్-ది-లైన్ ఏఎక్స్-7 ఏడబ్ల్యూడీ డీజిల్ వేరియంట్ ఆన్-రోడ్ ధర రూ. 31.5 లక్షలుగా ఉంటే ఢిల్లీలో మైక్రో ఎస్‌యూవీ ధర 29.62గా ఉంది. ముంబైలో రూ.30.2 లక్షలు, చెన్నైలో రూ.31.5 లక్షలు, హైదరాబాద్‌లో ఈ ఎస్‌యూవీ తగ్గింపుల అనంతరం రూ.31 లక్షలకు అందుబాటులో ఉంది. అలాగే కోల్‌కత్తాలో రూ.27.87 లక్షలు, లక్నోలో 28.97 లక్షలు, జైపూర్లో రూ.29.92 లక్షలు, అహ్మదాబాద్‌లో రూ.28 లక్షలు, ఇండోర్‌లో రూ.30.87 లక్షలుగా ఉంది. ఇక ఫీచర్ల విషయానికొస్తే టాప్-ఆఫ్-లైన్ ఏఎక్స్7 మోడల్ లెవెల్-1 ఏడీఏఎస్, ఇన్స్టుమెంట్ క్లస్టర్, ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ కోసం ట్విన్ డిజిటల్ స్క్రీన్లు, పనోరమిక్ సన్రూఫ్, 360-డిగ్రీ కెమెరా, డ్యూయల్-జోన్ క్లైమేట్ కంట్రోల్, ఎలక్ట్రికల్‌గా సర్దుబాటు చేసేలా డ్రైవర్ సీటు వంటి ఫీచర్లు యువతను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. వెంటిలేటెడ్ సీట్లు, ఏడు ఎయిర్‌బ్యాగ్లు, లెథెరెట్ సీట్ అప్హోల్బరీ, 12 స్పీకర్లతో 3డీ సౌండ్ సిస్టమ్ వంటివి ఈ కారు ప్రత్యేకతలుగా ఉన్నాయి. మహీంద్రా ఎక్స్‌యూవీ 700 రెండు ఇంజిన్ ఎంపికలతో వస్తుంది. 2.0-లీటర్, 4-సిలిండర్, టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజన్ 200 హెచ్‌పీ శక్తిని, 380ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. గేర్బాక్స్ ఎంపికల విషయానికి వస్తే 6 స్పీడ్ మాన్యువల్, 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ ఫీచర్లు ఆకట్టుకుంటాయి. మరో ఇంజిన్ విషయానికి వస్తే 2.2-లీటర్, 4-సిలిండర్, టర్బోచార్జ్ డీజిల్ ఇంజన్. ఇది రెండు స్టేట్స్ ఆఫ్ ట్యూన్‌తో వస్తుంది. పెట్రోల్ మాదిరిగానే, డీజిల్ ఇంజన్ కూడా 6 స్పీడ్ మాన్యువల్, 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్‌తో వస్తుంది

## ఈవీ స్కూటర్ కొనాలని ప్లాన్ చేస్తున్నారా..? ఆ విషయాలు తెలుసుకోకపోతే ఇక అంతే..




భారతదేశంలో పెట్రోలు స్కూటర్లు గత కొంతకాలంగా మార్కెట్లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అయితే ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ స్కూటర్లు కూడా మార్కెట్‌లో తమ హవాను చూపుతున్నాయి. ముఖ్యంగా తక్కువ నిర్వహణ కారణంగా ఈవీ స్కూటర్లకు ఫ్యాన్స్ బాగా పెరిగారు. అయితే కొత్తగా స్కూటర్ కొనాలి? అని అనుకునే వారికి పెట్రోల్, ఈవీ రెండు స్కూటర్లలో ఏది కొనాలనే అనుమానం బాగా ఉంటుంది. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా మనమూ మారాలనే ఉద్దేశంతో చాలా మంది ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కొనుగోలు చేయాలని అనుకుంటున్నారు. అయితే ఈవీ స్కూటర్ కొనుగోలు చేసే ముందు తప్పనిసరిగా పరిగణించాల్సి అంశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈవీ స్కూటర్‌ను కొనుగోలు చేసే ముందు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం.

### ప్రయాణించే దూరం

ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కొనుగోలు చేసే ముందు రోజూ మనం దూరం ప్రయాణం చేస్తామనే అంశంపై ఓ క్లారిటీ ఉంటారు. ఈవీ స్కూటర్ కచ్చితంగా బ్యాటరీ ఆధారంగా పని చేస్తుంది. అందువల్ల చార్జింగ్ అనేది కీలకంగా మారుతుంది. మన ప్రయాణ దూరం బట్టి బ్యాటరీ నిర్వహణ ఉండాలి. పెట్రోల్-ఆధారిత స్కూటర్లతో ఈ సమస్య ఉండదు. ఎక్కువ దూరం ప్రయాణించే వారికి ఈవీలు మంచి ఎంపిక కాదని నిపుణులు వివరిస్తున్నారు.

### చార్జింగ్

ఈవీ స్కూటర్లకు ప్రధాన సమస్య చార్జింగ్. అనుకోని సందర్భంలో స్కూటర్ చార్జ్ అయిపోతే తిరిగి చార్జ్ చేయడం పెద్ద ప్రహసనంగా ఉంటుంది. ప్రస్తుతం పెట్రోల్ బంకులు ఉన్నంత సంఖ్యలో ఈవీ చార్జింగ్ స్టేషన్లు లేవు. అందువల్ల ఈవీ ప్రయాణంలో చార్జింగ్ అనేది కీలక పాత్ర పోషిస్తుంది.

# ఎల్ఐసీలో బెస్ట్ ప్లాన్ ఒక్కసారి ఇన్వెస్ట్‌మెంట్‌తో ప్రతినెల రూ.12000 పెన్షన్

ప్రతి ఒక్కరూ తమ సంపాదన నుండి కొంత మొత్తాన్ని ఆదా చేస్తారు. వారి డబ్బు సురక్షితంగా ఉండటమే కాకుండా గొప్ప రాబడిని కూడా పొందే ప్రదేశంలో పెట్టుబడి పెడతారు. కొంతమంది రిటైర్మెంట్ ప్లాన్‌గా స్కీమ్‌లను ఎంచుకుంటారు. అందులో పదవీ విరమణ తర్వాత ప్రతి నెలా నిర్ణీత మొత్తాన్ని పొందుతారు. వారు ఎవరిపైనా ఆధారపడాల్సిన అవసరం లేదు. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ బీమా సంస్థ, లైఫ్ ఇన్సూరెన్స్.. ప్రతి ఒక్కరూ తమ సంపాదన నుండి కొంత మొత్తాన్ని ఆదా చేస్తారు. వారి డబ్బు సురక్షితంగా ఉండటమే కాకుండా గొప్ప రాబడిని కూడా పొందే ప్రదేశంలో పెట్టుబడి పెడతారు. కొంతమంది రిటైర్మెంట్ ప్లాన్‌గా స్కీమ్‌లను ఎంచుకుంటారు. అందులో పదవీ విరమణ తర్వాత




ప్రతి నెలా నిర్ణీత మొత్తాన్ని పొందుతారు. వారు ఎవరిపైనా ఆధారపడాల్సిన అవసరం లేదు. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ బీమా సంస్థ, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ప్రతి వయస్సు వారికి సంబంధించిన పాలసీలను తీసుకువస్తోంది. వీటిలో ఒకటి ఎల్ఐసి సరళ్ పెన్షన్ ప్లాన్. ఇది మీరు పెట్టుబడి పెట్టిన తర్వాత ప్రతి నెలా పెన్షన్‌కు హామీ ఇస్తుంది. ఎల్ఐసీ సరళ్ పెన్షన్ ప్లాన్ ప్రత్యేకత ఏమిటంటే దీనికి ఒక్కసారి మాత్రమే పెట్టుబడి అవసరం. జీవితాంతం పెన్షన్ ఏర్పాటు వస్తుంది. ఎల్ఐసీ సరల్ పెన్షన్ ప్లాన్ రిటైర్మెంట్ ప్లాన్‌గా బాగా పాపులర్ కావడానికి ఇదే కారణం. ప్రతి నెలా ఫిక్స్‌డ్ పెన్షన్ ఇచ్చే ఈ పథకం పదవీ విరమణ తర్వాత పెట్టుబడి ప్రణాళికలో సరిగ్గా సరిపోతుంది. ఎవరైనా ఇటీవల పదవీ విరమణ చేశారనుకుందాం. పదవీ విరమణ సమయంలో పిఎఫ్ ఫండ్, గ్రాట్యుటీ నుండి పొందిన డబ్బును అందులో పెట్టుబడి పెట్టగలిగితే, అతను జీవితాంతం ప్రతి నెలా పెన్షన్ ప్రయోజనం పొందుతూనే ఉంటారు.

# 37వ స్థానంలో నిలిచిన శుభ్‌మన్ గిల్

జింబాబ్వే పర్యటనను ఘనంగా ముగించిన భారత యువ ఆటగాళ్లు ఐసీసీ టీ20ల్లో ర్యాంకింగ్స్‌లో సత్తాచాటారు. అయిదు టీ20ల సిరీస్‌ను జింబాబ్వేపై 4-1తో టీమిండియా విజయం సాధించిన విషయం తెలిసిందే. తొలి టీ20లో ఓటమిపాలైనా, తర్వాత గొప్పగా పుంజుకుని విజయాలతో హోరెత్తించింది. భారత క్రికెట్ భవిష్యత్‌కు భరోసా ఇస్తూ శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని యువ జట్టు ఆకట్టుకుంది. అయితే ఈ సిరీస్‌లో అత్యధిక పరుగుల వీరుడిగా నిలిచిన శుభ్‌మన్ గిల్ ర్యాంకింగ్స్‌లో దూసుకెళ్లాడు. అతనితో పాటు యశస్వీ జైస్వాల్ తన ర్యాంక్‌ను మెరుగుపర్చుకున్నాడు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గెలిచిన వాషింగ్టన్ సుందర్, బంతితో అలరించిన ముకేశ్ కుమార్ కూడా ర్యాంకింగ్స్ ముందుకు వెళ్లారు. జింబాబ్వే సిరీస్‌లో42 సగటు, 125 స్ట్రైక్‌రేటుతో 170 పరుగులు చేసిన గిల్ ఏకంగా 36 స్థానాలు ఎగబాకి 37వ స్థానంలో నిలిచాడు. రోహిత్ శర్మ (42 ర్యాంక్), విరాట్ కోహ్లి (51) ర్యాంక్‌లను గిల్ అధిగమించాడు.



టీ20 వరల్డ్ కప్ ముగిసిన అనంతరం రోహిత్, కోహ్లి టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు జైస్వాల్ నాలుగు స్థానాలు ఎగబాకి ఆరో ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఈ సిరీస్‌లో జైస్వాల్ సెకండ్ లీడింగ్ రన్ స్కోరర్. 141 పరుగులు చేశాడు. రుతురాజ్ గైక్వాడ్ ఓ స్థానాన్ని కోల్పోయి ఎనిమిదో స్థానంలో కొనసాగుతున్నాడు. టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్ టాప్-10లో భారత్ నుంచి సూర్య, జైస్వాల్, రుతురాజ్ ఉన్నారు. సూర్యకుమార్ యాదవ్ 797 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. అగ్రస్థానంలో ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ (844 పాయింట్లు) ఉన్నాడు. ఆరు వికెట్లతో సిరీస్‌లో రాణించిన సుందర్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో 36 స్థానాలు మెరుగుపర్చుకుని 46 స్థానంలో నిలిచాడు. ముకేశ్ కుమార్ 21 స్థానాలు ఎగబాకి 73 ర్యాంక్‌కు చేరుకున్నాడు. కాగా, జింబాబ్వే సిరీస్‌కు దూరమైన అక్షర్ పటేల్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నాలుగు స్థానాలు కోల్పోయి 13వ ర్యాంక్‌లో నిలిచాడు. ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ టాప్‌లో కొనసాగుతున్నాడు. ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్‌లో హార్దిక్ పాండ్య ఆరో ర్యాంక్‌కు పడిపోయాడు. జింబాబ్వే పర్యటనకు దూరమైన హార్దిక్ కూడా నాలుగు స్థానాలు కోల్పోయాడు. టాప్‌లో హసరంగ ఉన్నాడు. జింబాబ్వే కెప్టెన్ ఓ స్థానాన్ని మెరుగుపర్చుకుని మూడో ర్యాంక్‌కు చేరుకున్నాడు.

# చివరి 5 ఓవర్లలో భారత బౌలర్లు, ఫీల్డర్లు అద్భుతమైన ప్రదర్శన చేశారు

### రోహిత్ శర్మ సంచలన కామెంట్స్

2007లో ధోని సారథ్యంలో టీమిండియా టి20 వరల్డ్ కప్ గెలిచింది. ఆ తర్వాత 2014లో ఫైనల్ వెళ్లినప్పటికీ శ్రీలంక చేతిలో ఓడిపోయింది. మళ్లీ 10 సంవత్సరాల తర్వాత ఫైనల్ వెళ్ళింది. వెస్టిండీస్ లోని బార్బడోస్ వేదికగా ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రికాతో తలపడింది. ఈ మ్యాచ్ లో టీమిండియా 176 రన్స్ చేసింది. 177 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 169 పరుగుల వద్ద ఆగిపోయింది. క్లాసెన్ 27 బంతుల్లో 52 పరుగులు చేసి, మెరుపు ఇన్నింగ్స్ ఆడినప్పటికీ.. ఉపయోగం లేకుండా పోయింది. ఓ ఎండ్ లో క్లాసెన్, మరో ఎండ్ లో డేవిడ్ మిల్లర్ ఉండడంతో దక్షిణాఫ్రికా విజయ సమీకరణం 30 బంతులకు 30 పరుగులుగా మారింది. అప్పటికి దక్షిణాఫ్రికా జట్టు చేతిలో ఆరు వికెట్లు చేతిలో ఉన్నాయి. మైదానం లోపల ఉన్న ఆటగాళ్లకు.. మ్యాచ్



చూస్తున్న అభిమానులకు భారత జట్టు విజయంపై ఏమాత్రం ఆశలు లేవు. ఈ స్థితిలో చివరి 5 ఓవర్లలో భారత బౌలర్లు, ఫీల్డర్లు అద్భుతమైన ప్రదర్శన చేశారు. ఫలితంగా భారత జట్టు అద్భుతమైన విజయం సాధించింది. కీలక సమయాలలో భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ సంచలన వ్యూహాలను అమలు చేసి దక్షిణాఫ్రికా జట్టుపై ఒత్తిడి పెంచాడు. వాస్తవానికి 15 ఓవర్ అక్షర్ పటేల్ వేశాడు. ఆ ఓవర్లో క్లాసెన్ చెలరేగిపోయాడు. ఆ సమయంలో ఏం చేయాలో రోహిత్ శర్మకు అర్థం కాలేదు.." ఒక్కసారిగా నా మైండ్ బ్లాంక్ అయిపోయింది. అటువంటి క్లిష్ట సమయంలో నేను మరో విధంగా ఆలోచించలేదు. అప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా స్పందించడం కీలకమనుకున్నాను. ప్రశాంతంగా మా ప్లాన్స్ అమలు చేయాలని భావించాను. దక్షిణాఫ్రికా విజయ్ సమీకరణం 30 బంతులకు 30 పరుగులుగా ఉన్నప్పుడు తీవ్రమైన ఒత్తిడికి గురైన మాట వాస్తవం. కానీ మా బౌలర్లు ఆ తర్వాతే 5 ఓవర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. దాన్నిబట్టి మేము ఎంత ప్రశాంతంగా ఉన్నామో అర్థం చేసుకోవచ్చు.

## స్పోర్ట్స్

# విరాట్ కోహ్లీ మమ్మల్నే స్లెడ్జ్ చేసేవాడు

### -ఆసీస్ మాజీ కెప్టెన్ టిమ్ పైన్ వెల్లడి



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని గత మూడు సీజన్లలో టీమిండియానే కైవసం చేసుకుంది. 2018-19 సీజన్‌లో విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో ఆస్ట్రేలియా పర్యటనకి వెళ్లిన భారత జట్టు, ఆసీస్ టీమ్‌కి చుక్కలు చూపించింది. ఆడిలైడ్ టెస్టులో 31 పరుగుల తేడాతో గెలిచిన భారత జట్టు, ఆ తర్వాత పెర్త్ టెస్టులో 146 పరుగుల తేడాతో ఓడింది. మెల్‌బోర్న్‌లో జరిగిన మూడో టెస్టులో 137 పరుగుల తేడాతో నెగ్గిన భారత జట్టు, సిడ్నీలో జరిగిన నాలుగో టెస్టును డ్రా చేసుకుంది. సిడ్నీలో ఆఖరి టెస్టులో ఆస్ట్రేలియాతో ఫాలో ఆన్ ఆడించి, పూర్తి ఆధిపత్యం చూపించింది కూడా.. బాల్ ట్యాంపరింగ్ కేసులో ఇరుక్కుని స్టీవ్ స్మిత్, టెస్టు కెప్టెన్సీ కోల్పోయాడు. దీంతో ఆస్ట్రేలియా టెస్టు కెప్టెన్‌గా వ్యవహరించిన టిమ్ పైన్, విరాట్ కోహ్లీ గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ కామెంట్లు చేశాడు.

'చాలామంది నాతో, విరాట్ కోహ్లీని స్లెడ్జ్ చేయొద్దని చెప్పేవాళ్లు. ఎందుకంటే అతనికి కోపం వస్తే, ఇంకా ఎక్కువగా పరుగులు చేస్తాడని... అయితే స్లెడ్జ్ చేసినా, చేయకపోయినా అతని బ్యాటింగ్ మారదు, విరాట్ క్రీజులోకి వస్తే ఫెయిల్ అయ్యే అవకాశాలు చాలా తక్కువ.. విరాట్ కోహ్లీకి కోపం తెప్పించాలని నేను ప్రయత్నించలేదు. అయితే అతని ఏకాగ్రతకు భంగం కలిగించేలా ఏదో ఒకటి మాట్లాడాలని చూసేవాడిని.. అతను ఓ బ్యాడ్ షాట్ ఆడితే వికెట్ దక్కుతుందని ప్రయత్నించేవాడిని... అయితే మా టీమ్ మేట్స్ కూడా అలా చేయొద్దని చెప్పేవాళ్లు.. నాకు అవమానంగా ఉండేది... నేను డగౌట్‌లో కూర్చొని, విరాట్ కోహ్లీని గమనిస్తూ ఉండేవాడిని.. మా ప్లేయర్లకు సెండాఫ్స్ ఇచ్చి, పంపించేవాడు.. అతను బ్యాటింగ్ చేసేటప్పుడు స్లెడ్జ్ చేయొద్దని మా కోచ్ చెప్పాడు. అదే మా ప్లాన్.. అతన్ని డిస్టబ్ చేయడానికి ప్రయత్నించకపోతే ఎక్కడ డిస్టబ్ అవుతాడు.. అలాగే మేం బ్యాటింగ్ చేస్తున్నప్పుడు వాళ్లు కూడా సైలెంట్‌గా ఉంటారని అనుకున్నాం..











# ఎన్టీఆర్ 'దేవర'కు పోటీగా వస్తున్న కార్తీ 'మెయ్యళగన్'

కోలీవుడ్ స్టార్ నటులు కార్తీ అరవింద స్వామి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మెయ్యళగన్ ఈ సినిమాకు '96' వంటి బ్లాక్ బస్టర్ సినిమాను అందించిన ప్రేమ్ కుమార్.సీ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్‌తో గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. దసరా కానుకగా ఈ సినిమాను సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలిపారు. అయితే ఇదే రోజున టాలీవుడ్ నుంచి మరో పెద్ద సినిమా రాబోతుంది. టాలీవుడ్ నటుడు ఎన్టీఆర్, కొరటాల శివ కాంబోలో దేవర అనే మూవీ వస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా కూడా సెప్టెంబర్ 2 విడుదల కానుంది. దీంతో దసరా రోజు బిగ్ ఫైట్ జరుగనున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రాన్ని 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్య- జ్యోతిక నిర్మిస్తుండగా.. రాజ్ కిరణ్, శ్రీదేవి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 96 సినిమా సంగీత దర్శకుడు గోవింద్ వసంత ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.

# మీ ఫుడ్‌కి నేనెప్పుడో ఫిదా -ఊర్వశి



ఊర్వశి రౌతేలా స్పెషల్ సాంగులకు మేం ఫిదా అయిపోతున్నాం అని సౌత్ ఆడియన్స్ అంటుంటే, దక్షిణాది ఫుడ్‌కి నేనెప్పుడో ఫిదా అయిపోయాను అని అంటున్నారు ఆమె. ఇంతకీ ఆమెకు అంతగా నచ్చిన సౌత్ ఇండియన్ డిషెస్ ఏంటి.? నార్త్ నుంచి సౌత్‌కి వస్తున్న హీరోయిన్లకు ఎంత క్రేజ్ ఉంటుందో, స్పెషల్ సాంగులు చేస్తున్న ఊర్వశి రౌతేలాకు కూడా అంతే చరిష్మా ఉంది.ఎంత స్టార్ హీరో అయినా, వారికి తగ్గట్టు కాలు కదిపే ఆమె డ్యాన్సింగ్ స్కిల్స్ కి ఫుల్ మార్కులు వేసేస్తున్నారు మన వారు. పక్కా ప్రొఫెషనల్‌గా ఉండటం కూడా ఆమెకు బాగా కలిసొస్తున్న విషయంమెగాస్టార్‌తో కాలు కదిపినా, ఇప్పుడు నందమూరి బాలకృష్ణ సినిమాలో స్పెషల్‌గా యాక్ట్ చేస్తున్నా ఆమెకు కలిసొస్తున్న విషయం అదే.దక్షిణాది ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్ల, ఇక్కడ ఫుడ్‌కి కూడా బాగా అలవాటుపడిపోయానని అంటున్నారు ఊర్వశి రౌతేలా.దోశల్లో ఇన్ని రకాలుంటాయని తెలిసి ఫిదా అయ్యాయని అంటున్నారు. ఇడ్లీ పొడి, దోశ కారం ఉంటే రోజు గడిపేయొచ్చనివిస్తోందని చెబుతున్నారు.తాను బేసిగ్గా కార్బ్స్ అవాయిడ్ చేస్తానని, అలాంటిది ప్రతి మీల్ లోనూ కనీసం రెండు, మూడు స్పూన్ల బిర్యానీ అయినా టేస్ట్ చేస్తున్నానని అన్నారు ఊర్వశి రౌతేలా.ఇటీవల షూటింగ్‌లో గాయపడ్డ ఆమె హైదరాబాద్‌తో పాటు, ఈ ఫుడ్‌ని కూడా బాగానే మిస్ అవుతున్నట్టున్నారని అంటున్నారు ఫ్యాన్స్.

# జాన్వీకపూర్ హిందీ చిత్రం 'ఉలాజ్' ట్రైలర్ విడుదల



ఇజాన్వీకపూర్ లీడ్ రోల్‌లో నటించిన హిందీ చిత్రం 'ఉలాజ్'. నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ సుధాన్షు సారియా దర్శకత్వం వహించాడు. గుల్షన్ దేవయ్య, రోషన్ మాథ్యూ, రాజేష్ థాయ్‌లాంగ్, మియాంగ్ చంగ్, సచిన్ ఖేడ్‌కర్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ ట్రైలర్‌ను విడుదల చేశారు. హార్వర్డ్ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ అయిన సుహానా భాటియా... లండన్ రాయబార కార్యాలయంలో యంగెస్ట్ డిప్యూటీ హై కమిషనర్‌గా సెలక్ట్ అయినట్టు ట్రైలర్ ప్రారంభంలోనే చూపించారు. తన ఫ్యామిలీ బ్యాగ్రౌండ్, ఇంటి పేరు వల్లే చిన్న వయసులో ఆమెకు అంత పెద్ద పదవి దక్కిందంటూ కొలీగ్స్ తనపై నెపోటిజం కామెంట్స్ చేస్తారు. మరోవైపు ఓ అండర్ కవర్ ఏజెంట్ నుంచి ఆమెకు ఓ చాలెంజ్ ఎదురవుతుంది. రాయబార కార్యాలయం నుంచి రహస్య సమాచారం లీక్ అవడం, అదే సమయంలో 24 గంటలు ఆమె కనిపించకపోవడంతో ఆమెపై అనుమానాలు వ్యక్తం అవుతాయి. ఆ పద్మవ్యూహం నుంచి తప్పించుకుని, తన నిజాయితీని ఆమె ఎలా నిరూపించుకుంది అనేది మెయిన్ కాన్సెప్ట్. రాజేంద్రగుప్తా, జితేంద్ర జోషి, వినీత్ జైన్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 2న విడుదల కానుంది.

# ఫిలిమ్ ఫేర్ అవార్డుల్లో బలగం సత్తా



టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజ్ బ్యానర్‌లో జబర్దస్త్ కమెడియన్ దర్శకుడు వేణు డైరెక్షన్‌లో వచ్చిన బ్లాక్ బస్టర్‌చిత్రం 'బలగం' చిత్రం 2024 ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్ సత్తా చాటింది. ఈ చిత్రం ఏకంగా 8 కేటగిరీల్లో నామినేట్ అయ్యింది. ఈ విషయాన్ని దిల్ రాజ్ ఎక్స్ వేదికగా వెల్లడించాడు. తాజాగా ఈ ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ సంగీతం, ఉత్తమ లిరిక్స్, ఉత్తమ సహాయ నటితో పాటు ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్( మేల్, ఫిమేల్) కేటగిరీల్లో నామినేట్ అయ్యింది. ఇక అవార్డు ఫలితాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు ఫిల్మ్ ఫేర్ ప్రకటించింది. ఈ చిత్రంలో ప్రియదర్శి , కావ్య కల్యాణ్ రామ్ హీరోహీరోయిన్లుగా నటించగా.. వేణు ఎల్దండి, మురళీధర్ గౌడ్, జయరామ్, రూప, రచనా రవి కీలక పాత్రల్లో కనిపించారు.తెలంగాణలోని కుటుంబ మూలాలు, భావోద్వేగాల నేపథ్యంలో గత ఏడాది విడుదల అయిన ఈ చిత్రం బాక్సాఫీస్ మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా పలు అవార్డులు కూడా సొంతం చేసుకుంది. ఈ సినిమాను తెలంగాణలోని ప్రతి పల్లె చూసిందంటే ప్రేక్షకులు ఎంత నచ్చిందో అర్థం చేసుకోవచ్చు.



# కల్కి విజయం ప్రభాస్‌కు రొటీన్ కావచ్చు...

## గొప్పచిత్రంలో భాగమైనందుకు ఆనందిస్తున్నా: అమితాబ్

ప్రభాస్ హీరోగా అమితాబ్‌బచ్చన్ కీలక పాత్రలో నటించిన సరికొత్త చిత్రం 'కల్కి 2898 ఏడీ' రూ.1000 కోట్లకు పైగా వసూళ్లతో దూసుకెళ్తోంది. ప్రపంచవ్యాప్తంగా తమ చిత్రానికి వస్తోన్న విశేష స్పందనపై అమితాబ్ బచ్చన్ ఆనందం వ్యక్తంచేశారు. 'కల్కి' ఘన విజయంలో భాగమైన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. ప్రేక్షకుల అభిమానం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి సక్సెస్‌లు ప్రభాస్‌కు రొటీన్‌గా మారాయని.. ఇటీవల కాలంలో ఆయన నటించిన చాలా చిత్రాలు రూ.1000 కోట్ల క్లబ్‌లోకి వచ్చాయని తెలిపారు. 'నా వరకూ ఇలాంటి గొప్ప చిత్రంలో భాగమైనందుకు ఆనందిస్తున్నా. ఈ చిత్రాన్ని నేను ఎంతగా ఎంజాయ్ చేశానో చెప్పడానికి మాటలు చాలడం లేదు. ఇప్పటికే నాలుగుసార్లు సినిమా చూశా. సినిమా చూసిన ప్రతిసారీ ఏదోఒక కొత్త విషయాన్ని తెలుసుకుంటూనే ఉన్నా అని ఆయన చెప్పారు. నాగ్ అశ్విన్ విజన్, అశ్వనీదత్, ప్రియాంక, స్వప్న పనితీరును ఆయన ప్రశంసించారు. ఎపిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ మూవీగా ప్రేక్షకుల ముందుకువచ్చిన 'కల్కి' కలెక్షన్లలో రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకూ రూ.1000 కోట్లకు పైగా రాబట్టినట్లు చిత్రబృందం తెలిపింది. అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్‌హాసన్.. సుప్రీంయాస్కిన్‌గా కీలకపాత్రలు పోషించారు. విజయ్ దేవరకొండ (అర్జునుడు), దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రల్లో అలరించారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**